షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1 YEAR HAPPY WORK ANNIVERSARY...

సంపుటి : 2 సంచిక : 25 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 7 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 24 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 6 Decmbar 2024 PAGES : 8 PRICE : 5/-

## యూపీలో ఒకే రోజు రెండు ఘోర ప్రమాదాలు..

- 12 మంది దుర్మరణం..
- అదుపుతప్పి ట్యాంకర్‌ను ఢీ కొట్టిన ఓ డబుల్ డెక్కర్ బస్సు
- మరో 40 మంది తీవ్రంగా గాయపడ్డాలు
- ఝాన్సీ-మీర్జాపూర్ హైవేపై అదుపుతప్పి ఎదురుగా లారీని ఢీకొట్టిన కారు



## రైతుల ఆందోళన..

- ఆ 10 గ్రామాల్లో ఇంటర్నెట్ సేవలు బంద్
- భారీ సంఖ్యలో రైతులు శంభు బార్డర్‌కు చేరుకుని ర్యాలీగా ఢిల్లీకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు.
- ఢిల్లీ సరిహద్దుల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు
- టియర్ గ్యాస్ ప్రయోగించిన పోలీసులు..





## త్వరలోనే ఆ స్కాములను బయట పెడతాం

- మంత్రి కొల్లు రవీంద్ర మాస్ వార్నింగ్
- అవినీతి కేసుల్లో అడ్డంగా బుక్కైన విజయసాయి రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని
- గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం మొత్తాన్ని జగన్ రెడ్డి నాశనం చేశారు
- తోడు దొంగలు, జైలు పక్షుల గత ఐదేళ్ల దోపిడీ బయట పడుతుందనే భయంతో ఇష్టానుసారం మాట్లాడుతున్నారు
- 74 ఏళ్ల వయసులో కూడా చంద్రబాబు రాష్ట్రానికి పెట్టుబడుల కోసం నిరంతరం శ్రమిస్తున్నారు.

# గ్లోబల్ హబ్‌గా ఏపీ

- డీప్ టెక్నాలజీతో ఉపాధి అవకాశాలు మెరుగుదల
- ఏపీని నాలెడ్జ్ హబ్‌గా తయారు చేస్తాం
- వైజాగ్‌లో ఐటీ ని అభివృద్ధి చేస్తాం
- ప్రపంచంలో ఎక్కడ చూసినా సాంకేతికత పైనే చర్చ
- దేశం మొత్తం ఏపీ వైపు చూసే విధంగా పనిచేస్తాం
- డీప్‌టెక్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ సమావేశంలో సీఎం చంద్రబాబు
- వంద శాతం గ్రీన్ ఎనర్జీకి వెళ్ళాలి అనేది మా ప్రభుత్వం లక్ష్యం




విశాఖపట్నం

ప్రస్తుతం ప్రపంచంలో ఎక్కడైనా సాంకేతికతపైనే చర్చ జరుగుతోందని, దీంతో అనేక నూతన మార్పులు వస్తున్నాయి, జీవితంలో అది ఓ భాగంగా మారిపోయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విశాఖపట్నంలో శుక్రవారం నిర్వహించిన డీప్‌టెక్ ఇన్నోవేషన్ కాంక్లేవ్‌కు సీఎం చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ హబ్‌గా తయారు చేస్తాం. ఐటీ, నాలెడ్జ్ ఎకానమీలో యువత సమర్థులుగా మారుతున్నారని చెప్పారు. విదేశాల్లోని మన దేశ ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారేనని తెలిపారు. భారత్‌లో ఆధార్ సాంకేతికత అనుసంధానంతో అన్ని వివరాలు తెలుస్తున్నాయి. 1995లో తొలిసారి సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివద్ధికి కషి చేశా. పీపీపీ పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించాం. ఇప్పటి వరకు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పనులు జరిగేవి. కొత్తగా పీ4 విధానం తీసుకొస్తున్నాం. ఇక నుంచి ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్య విధానంతో ముందుకెళ్తాం. డీప్ టెక్నాలజీతోనూ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. పర్యాటక రంగంలోనూ కొత్త విధానాలు తీసుకొచ్చేలా ఆలోచనలు చేస్తున్నాం. ప్రస్తుతం డ్రోన్లు కూడా కీలకంగా మారాయి. వాటితోనూ అన్ని - మిగతా3లో

## ఆ బియ్యం సంగతి తేల్చేందుకు
# రంగంలోకి స్పెషల్ ఆఫీసర్

- కాకినాడ పోర్టు నుంచి బియ్యం అక్రమ రవాణా...
- వినీత్ బ్రిజ్ లాల్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు
- కాకినాడ పోర్టు నుంచి బియ్యం అక్రమ రవాణా
- ఆరుగురితో సిట్ ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వం
- 15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం




అమరావతి

కాకినాడ పోర్ట్ వేదికగా ప్రజా పంపిణి వ్యవస్థ బియ్యం విదేశాలకు తరలించడంపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్)ను ఏర్పాటు చేసింది. సీనియర్ ఐపీఎస్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ సారథ్యంలో ఐదుగురు సభ్యులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ బృందంలో సభ్యులుగా బి ఉమామహేశ్వర్, టి అశోక్ వర్ధన్, ఎం. బాలసుందర్రావు, ఆర్ గోవిందరావు, ఎం రత్తయ్యలు నియమించింది. ఈ మేరకు జీవో నెంబర్ 2103ను సాధారణ పరిపాలన శాఖ శుక్రవారం జారీ చేసింది. ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ కేసుకు సంబంధించిన పురోగతిపై నివేదిక ఇవ్వాలని - మిగతా3లో



సివిల్ సర్వీస్ అభ్యర్థుల నిరసన..
## పోలీసులు లాఠీచార్జ్

- ఈ పరీక్షల్లో మార్పులు చేయవద్దు
- పాతపద్ధతిలోనే నిర్వహించాలని డిమాండ్
- 70వ కంబైన్డ్ ప్రిలిమినరీ పరీక్షను నార్మలైజ్ చేస్తున్నట్లుగా వస్తున్న వార్తలపై ఆందోళన
- గతంలో మాదిరిగానే పరీక్షా విధానాన్ని కొనసాగించాలని డిమాండ్

## జగన్ అరాచక పాలన చేశారు

- నెల్లూరులో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం
- కొత్తగా 16 పార్కులను ఏర్పాటు చేస్తామన్న నారాయణ
- పార్కులను దాతలు దత్తత తీసుకోవాలని విన్నపం




## నా ఎస్సీ, నా ఎస్టీ అంటూనే వెన్నుపోటు

- ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు
- రాష్ట్రంలో అంబేద్కర్ ఆశయాలను తూచా తప్పకు డా అమలు చేస్తున్న పార్టీ టీడీపీ
- దేశంలో మొదటి సారిగా దళిత వ్యక్తి జీఎంసీ బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌గా, ప్రతిభా భారతిని శాసన సభ స్పీకర్‌గా చేసిన ఘనత టీడీపీదే
- వైసీపీ పాలనలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను కూడా దారి మళ్ళించారు
- ఒక దళిత వ్యక్తిని వైసీపీ ఎమ్మెల్సీ చంపేసి, ఇంటికి డోర్ డెలివరీ చేస్తే, అతనికి సన్మానం చేసిన ఘనుడు జగన్

విజయవాడ

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు రక్తదానం చేశారు. రాష్ట్రంలో అంబేద్కర్ ఆశయాలను తూచా తప్పకు డా అమలు చేస్తున్న పార్టీ టీడీపీ అన్నారు. దేశంలో మొదటి సారిగా దళిత వ్యక్తి జీఎంసీ - మిగతా3లో





## ఏపీలో ఇంటర్ పరీక్షల నిర్వహణపై కసరత్తు

అధికారులు ప్రతిపాదించిన తేదీలు ఇవే!

మార్చి 1 నుంచి 20 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించాలని అధికారుల ప్రతిపాదన

ఫిబ్రవరి 1, 3వ తేదీల్లో మానవ విలువలు, నైతికత పరీక్ష

అలాగే మార్చి 10 నుంచి ఇంటర్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్

# ఆ బియ్యం సంగతి తేల్చేందుకు రంగంలోకి స్పెషల్ ఆఫీసర్

-మొదటిపేజీ తరువాయి

సిట్‌ను ఆదేశించింది. అలాగే సిట్‌కు పూర్తి స్థాయి అధికారాలు కట్టబెట్టింది. పోర్టు ద్వారా బియ్యం విదేశాలకు రవాణా, కాకినాడ జిల్లాతోపాటు అందుకు సంబంధిత నేరాలపై విచారణ జరపాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ దర్యాప్తులో భాగంగా సిట్‌కు.. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం అందించేందుకు సహకరించాలని సూచించింది.
అలాగే తనిఖీ, సీజ్ చేసే అధికారంతోపాటు సాక్ష్యులను విచారించి తద్వారా పత్రాలను పొందే హక్కు సైతం సిట్‌కు ప్రభుత్వం కల్పించింది. అదే విధంగా చట్టపరంగా నిందితులను అరెస్ట్ చేసి.. విచారించే హక్కును సైతం సిట్‌కు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది.
ఇటీవల కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు తరలిస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తించారు. ఆ క్రమంలో ఆ బియ్యం నిల్వ ఉన్న నౌకను సీజ్ చేయాలని అధికారులను ఆయన ఆదేశించిన విషయం విధితమే. అయితే ఇటీవల అమరావతిలో సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. వీరిద్దరు భేటీలో కాకినాడ పోర్టు నుంచి బియ్యం అక్రమ రవాణా అంశం చర్చకు వచ్చినట్లు ప్రచారం జరిగింది. అలాగే ఇ దే అంశంపై ఇటీవల కేబినెట్ భేటీలో చర్చించినట్లు సమాచారం. ఆ క్రమంలో తాజాగా కాకినాడ నుంచి బియ్యం అక్రమ రవాణాపై సిట్ ఏర్పాటు చేస్తే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మరోవైపు కాకినాడ పోర్ట్‌లో దాదాపు 40 శాతానికి పైగా వాటాను చైర్మన్ కేవీ రావుపై గత ప్రభుత్వంలోని వైసీపీ పెద్దలు ఒత్తిడి తీసుకు వచ్చారనే ఆరోపణలు వచ్చాయి. ఇదే అంశంపై సీఎం చంద్రబాబు సైతం స్పందించారు. ఆ క్రమంలో వైసీపీ అగ్రనేతలపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు.

# రైస్ దందా మాటున కథలెన్నో...




**కాకినాడ :** కాకినాడ పోర్టు నుంచి రేషన్ దందాపై రోజుకో నిజం వెలుగులోకి వస్తోంది. కొద్దిరోజుల కిందట సౌత్ ఆఫ్రికా కు రేషన్ బియ్యం తో వెళ్తున్న షిప్ ను కాకినాడ జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పి సీజ్ చేశారు. అటు తరువాత నేరుగా డిప్యూటీ సీఎం పవన్ ఆ షిప్ ను పరిశీలించి సంచలన వ్యాఖ్యలు చేశారు. అటు తర్వాత ఈ అంశం మరింత హాట్ టాపిక్ అయ్యింది. రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీసింది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖలతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. రాష్ట్రం దందాను ఉక్కు పాదంతో అణచివేయాలని నిర్ణయం తీసుకుంది. అయితే ఈ విషయంలో వైసిపి ఎదురుదాడి చేస్తోంది. బియ్యం దందాలో టిడిపి నేతల సమీప బంధువులు ఉన్నారని ఆరోపిస్తోంది. ఇది ఒక రాజకీయ అంశంగా మారిపోయింది. ఈ తరుణంలో కాకినాడ పోర్టు యజమానుల్లో ఒకరైన కెవి రావు సిఐడి ఫిర్యాదుతో కొత్త మలుపు తిరిగింది. రైస్ దందా ఓవైపు..పోర్టునే కబ్జా పెట్టినట్లు చెబుతున్న మాటలు ఇంకోవైపు కాకరేపుతున్నాయి. కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం దందా ఇష్యూ..తెలుగు స్టేట్స్‌లో వారం రోజులుగా వెబ్ సిరీస్‌లా కొనసాగుతోంది. మొదట కలెక్టర్ షిప్ పరిశీలన..తర్వాత పవన్ టూర్‌తో వెరీ ఇంట్రెస్టింగ్‌గా మారింది సీన్. సీజ్ ది షిప్ టాపిక్ ట్రెండింగ్‌లోకి ఉండగానే..మంత్రివర్గ ఉప సంఘం భేటీ, టాస్క్‌ఫోర్స్ కమిటీ, సీసీ కెమెరాలతో నిఘా ఇలా పోర్టునే నిఘా నీడలో పెట్టాలని ఫిక్స్ అయ్యారు. చీమ చిటుక్కుమన్నా తెలిసిపోయే స్పెషల్ సెక్యూరిటీ టీమ్‌తో భద్రతను పటిష్టం చేయాలని డిసైడ్ చేసింది ఏపీ సర్కార్. ఇంతలోనే మరో వార్త సెన్సేషన్ అవుతోంది. వైసీపీ పెద్దల డైరెక్షన్‌లో కొందరు ఏకంగా కాకినాడ పోర్టునే కబ్జా పెట్టారట.కాకినాడ సీ పోర్ట్ లిమిటెడ్, కాకినాడ సెజ్‌లోని రూ. 3,600 కోట్ల విలువైన వాటాలను కేవీ రావు నుంచి గత ప్రభుత్వ హయాంలో బలవంతంగా లాక్కున్నారంటూ ఓ వార్త హల్ చల్ చేస్తోంది. దీనిపై కేసు నమోదు చేసిన సీఐడీ..కేవీ రావు ఫిర్యాదులో పేర్కొన్న వారిని కీలక నిందితులుగా భావిస్తోంది. వాటాలు రాసివ్వకపోతే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని బెదిరించారని కేవీ రావు ఫిర్యాదు చేశారట. తనను భయపెట్టి అత్యధిక షేర్లను అరబిందో సంస్థకు అప్పగించేలా చేశారనేది కేవీ రావు ప్రధాన ఆరోపణ. ఈ కేసులోనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ వైసీపీ ఎంపీ, మరో ముఖ్యనేత తనయుడు, ఓ పారిశ్రామికవేత్తకు ఎల్వోసీ ఇచ్చినట్లు టాక్. ఈ ముగ్గురు విదేశాలకు పారిపోకుండా దేశంలో ఉన్న అన్ని ఎయిర్‌పోర్టులకు లుక్ ఔట్ నోటీసులు పంపించారట ఏపీ సీఐడీ అధికారులు.బియ్యం దందాపై కూపీ లాగితే డొంక మొత్తం కదిలిందట. కాకినాడ పోర్టు ఎవరి ఆధీనంలో ఉంది. ఎవరెవరికి వాటాలున్నాయని లెక్కలు తీస్తుండగా..అప్పటి ప్రభుత్వ హయాంలో జరిగిన సెటిల్‌మెంట్ కథ వెలుగులోకి వచ్చిందంటున్నారు. వ్యాపారం చేసుకునే వాళ్లను బెదిరించి..గత ప్రభుత్వ అధినేతల కనుసన్నల్లో..తమ కావాల్సిన వారికి పోర్టులో వాటాలు దక్కేలా చేసుకున్నారని మండిపడుతున్నారు కూటమి నేతలు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని..వైసీపీ పాలకులు, వారి అండతో కొందరు గన్ను పెట్టి బెదిరించి ఆస్తులు రాయించుకున్నారని ఆరోపిస్తున్నారు ఏపీ సీఎం చంద్రబాబు. ఇలాంటివి దేశచరిత్రలోనే ఎప్పుడూ జరగలేదంటూ ఆఫ్ ది రికార్డులో ఆవేదన వ్యక్తం చేశారు చంద్రబాబు.మహారాష్ట్రలో దావూద్ ఇబ్రహీం లాంటి ముఠాలు ప్రజల్ని బెదిరించి, భయపెట్టి ఆస్తులు రాయించుకుంటే వాటిని సీజ్ చేసిన దాఖలాలు ఉన్నాయి. ఆ చట్టంపై సమాచారం తెప్పించుకుంటామంటున్నారు సీఎం చంద్రబాబు. ఇప్పటికే భూఆక్రమణల నిరోధక చట్టం తీసుకొచ్చామన్న బాబు..కాకినాడ పోర్టు, సెజ్‌లలో బలవంతంగా వాటాలు రాయించుకున్న వ్యవహారం దీని పరిధిలోకి వస్తుందో, లేదో పరిశీలిస్తున్నారట. ఏదైనా బియ్యం దందా నుంచి స్టార్ట్ అయిన వ్యవహారం వెనుక ఇంత పెద్ద స్టోరీ ఉందనేది ఊహించని డెవలప్‌మెంట్. సస్పెన్స్ థ్రిల్లర్ క్రైమ్ స్టోరీలో..ఊహించని క్లైమాక్స్ రేంజ్‌లో సెటిల్‌మెంట్ ఎపిసోడ్ వెలుగులోకి రావడం పాలిటిక్స్‌ను షేక్ చేస్తోంది.
ఉన్నాయ.
× 2500 కోట్ల రూపాయల వాటాను 494 కోట్లకు లాక్కున్నారు.సెజ్ లో నా వాటా విలువ 1109 కోట్ల రూపాయలు.దానిని కేవలం 12 కోట్లకు లాగేసుకున్నారు.
× నిజాయితీగా వ్యాపారం చేసాం. ప్రభుత్వానికి రూపాయి కూడా పన్ను ఎగ్గొట్టలేదు.అయినా సరే తీరని అన్యాయం చేశారు. వైసీపీ కీలక నేత వై వి సుబ్బారెడ్డి కొడుకు విక్రాంత్ రెడ్డి చెప్పినట్లుగా చేయాలని చెప్పారు. కనీసం మా మాటలను కూడా వినలేదు.
× ఉమ్మడి రాష్ట్రంలో 1999లో అప్పటి ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాం. కాకినాడ పోర్టును డెవలప్ చేసాం.జిఎంఆర్ తో కలిసి కాకినాడ సెజ్ ను ఏర్పాటు చేసాం. దీనికోసం కాకినాడఇన్ఫ్రాస్ట్రక్చర్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని ఏర్పాటు చేశాం. మా కంపెనీలో ఆదాయం 22 శాతం ప్రభుత్వానికి చెల్లించేలా అప్పట్లో ఒప్పందం కుదిరింది.
× 2019 వరకు అంత సవ్యంగానే నడిచింది. ఆ తరువాతే ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయి. మా సంస్థ ప్రభుత్వానికి 994 కోట్లు ఎగ్గొట్టినట్లు రిపోర్టులు చూపారు. అప్పుడే విజయసాయిరెడ్డి తో పాటు విక్రాంతి రెడ్డిని కలవాలని చెప్పారు. మమ్మల్ని బెదిరించి మా కంపెనీ షేర్లు అమ్మేందుకు సిద్ధపడ్డారు. బలవంతంగా లాక్కున్నారు. అంతా తమకే కట్టబెట్టాలని అరబిందో యాజమాన్యం వార్నింగ్ ఇచ్చింది. కుటుంబమంతా జైలుకు పంపిస్తామని హెచ్చరించడంతో భయపెట్టి విక్రయించాం. అంటూ సంచలన విషయాలు బయట పెట్టారు కెవి రావు. ఇప్పుడు ఇవే సోషల్ మీడియాలో హైలెట్ అవుతున్నాయి.
మొత్తానికి కేవీ రావు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి..ముగ్గురిపై లుక్ ఔట్ నోటీసులు జారీ చేసినప్పటికీ..ఈ వ్యవహారం అంతా ఎటు దారి తీస్తుందో..ఎలా విచారణ చేయాలో కూడా ఏపీ సర్కార్‌కు అంతు చిక్కడం లేదట. అసలు ఇంత దారుణంగా బిహేవ్ చేశారా అని షాక్ అయిపోతున్నారట. బాధ్యతాయుతమైన పొజిషన్‌లో ఉంటూ అడ్డూ అదుపు లేకుండా ఏంటి ఇదంతా..చెప్పుకుంటూపోతే మరో ఐదేళ్లు అరాచకం ఫైల్స్ కంటిన్యూ అవుతుందంటున్నారు కూటమి నేతలు. అసలు కాకినాడ పోర్టు కబ్జా నిజమా.? లేదా.? రైస్ మాఫియాను గెలికితేనే పోర్టు కబ్జా వ్యవహారం బయటికి వచ్చిందా.? ఇదంతా బయట జరుగుతున్న ప్రచారమేనా..నెక్స్ట్ ఇది ఎటు టర్న్ తీసుకోబోతుందనేది అయితే ఇప్పటికి ఇంట్రెస్టింగ్‌గా మారింది.

# కృష్ణదాస్‌కు ఉచ్చు బిగిసినట్టేనా

**శ్రీకాకుళం:** ఉద్యోగి అనతి కాలంలోనే కోట్లకు పడగలెత్తడం శ్రీకాకుళం జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. ఐదేళ్ల వ్యవధిలోనే ఊహించని స్థాయిలో ఆస్తులు కూడబెట్టటం ప్రతి ఒక్కరినీ అశ్చర్యానికి గురిచేస్తుంది. అది కూడా ఒక డిప్యూటీ సీఎం దగ్గర పీఏగా పనిచేసిన మామూలు ఉద్యోగి.. కోట్లు సంపాదించుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడా వ్యవహారం మాజీ ఉప ముఖ్యమంత్రికి తలనొప్పిగా మారిందంటున్నారు..గుండా మురళి 2016 లో శ్రీకాకుళం జిల్లా బుడితి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో ల్యాబ్ అసిస్టెంట్ గా ఉద్యోగనీ లో చేరాడు. మూడేళ్ళ తరువాత 2019 లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. .వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అప్పటి నరసన్నపేట వైసీపీ శాసన సభ్యుడు, డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్ దగ్గర వ్యక్తిగత సహాయకుడి చేరాడు.. అప్పటి నుంచే మురళి వ్యవహార శైలి లో మార్పువచ్చిందనే వాదన వైసీపీ వర్గాల్లోనే వినిపిస్తునీది.ధర్మాన కృష్ణదాస్ దగ్గర పీఏగా చేసినంత కాలం ఉద్యోగాల ఇప్పిస్తానని మురళి డబ్బులు వసూలు చేసేవాడన్న ఆరోపణలు ఉన్నాయి. ఇసుక దందాలు, అభివృద్ధి పనుల్లో కమిషన్లు వసూలు చేసేవాడని మురళి వైసీపీ నాయకులే ఆరోపణలు గుప్పిస్తున్నారు. మరో వైపు వికలాంగుల పేరు మీద అనర్హులకు పింఛన్లు ఇప్పించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అంతటితో ఆగకుండా ఎంపీటీసీలు, పలు శాఖలకు చెందిన చైర్మన్ల వద్ద కూడా కమిషన్లు వసూలు చేసేవాడని సొంత పార్టీ వాళ్లే ఆరోపిస్తున్నారుఐదేళ్ల లో అలా అడ్డగోలుగా సంపాదించిన డబ్బుతోనే చిన్న ల్యాబ్ టెక్నీషియన్ నుంచి మురళి బిలియనీర్‌గా ఎదిగాడని వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సొంత పార్టీకి చెందిన వాళ్ళు ఏదైనా పనిమీద ధర్మాన కృష్ణదాస్ దగ్గరకు వస్తే పీఏ చేయి తడిపితే తప్ప.. పెద్దాయనను కలవటం సాధ్యమయ్యేది కాదంట. ఈ విధంగా సంపాదించిన డబ్బుతోనే అనతి కాలంలోనే మురళి కుబేరుడిగా మారిన మురళి పాపాలు ఏసీబీ దాడులతో పండాయంటున్నారు మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్ వద్ద గతంలో ప్రభుత్వ పీఏగా చేసిన గొండు మురళి ఆస్తులపై ఏసీబీ రైడ్స్ నిర్వహించింది. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో శాఖ, శ్రీకాకుళం జిల్లాలో మొత్తం ఆరు చోట్ల సోదాలు నిర్వహించారు ఏసీబీ అధికారులు. కృష్ణ దాసు ఎమ్మెల్యేగా, డిప్యూటీ సీఎంగా ఉన్న సమయంలో సుదీర్ఘకాలం ఆయన వద్ద మురళీ పీఏగా పని చేశారు. కృష్ణ దాస్‌కి సన్నిహితుడిగా మెలిగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు తన మాతృశాఖ అయిన వైద్య ఆరోగ్యశాఖలోకి వెళ్లిపోయారు ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలోని బుడితి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఓ సాధారణ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న మురళీ ఆస్తుల వివరాలు చూస్తే కళ్లు తిరిగాల్సిందే. గొండు మురళికి చెందిన 20 ఎకరాలకు పైగా భూమి, విశాఖ, శ్రీకాకుళం సహా పలు ప్రాంతాల్లో పలు ప్లాట్లు, ఫ్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్లు, కిలో బంగారు ఆభరణాలు, 11.36 కిలోల వెండి వస్తువులు తదితరాలను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాటి మార్కెట్ విలువ రూ.70 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ఈ నేపథ్యంలో ఆయనను అరెస్టు చేశారు.అసలు ఐదేళ్లు పీఏగా తన దగ్గరే ఉన్న వ్యక్తి ఇలా అక్రమ మార్గంలో డబ్బులు సంపాదిస్తే..మాజీ మంత్రి ధర్మాన కృష్ణ దాస్ కు తెలియకుండా ఎలా ఉంటుందన్న చర్చ శ్రీకాకుళం జిల్లాలో జోరుగా నడుస్తుంది. లేందంటే చూసి చూడనట్లు కృష్ణదాస్ వదిలేసారా..?.. అదీ కాకుంటే బినామీ వ్యవహారమా? అని సొంత పార్టీ వాళ్లే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అసలు ఇదంతా ధర్మాన కృష్ణదాస్‌కు తెలియకుండా జరిగిందంటే నమ్మలేకపోతున్నామంటున్నారుమురళి వ్యవహారంతో కృష్ణదాస్ తర్జన భర్జన పడుతున్నారంట.. మురళి ముడుపుల వ్యహారం ఆదిలోనే గుర్తించి కట్టడి చేసిఉంటే.. బాగుండేదని తన అనుయాయులు దగ్గర వాపోతున్నారంట .. మాజీ పీఏ వ్యవహారం చివరకి తనకే తల నొప్పిగా మారిందని మథనపడుతున్నారంట.. మురళీ దగ్గరే అన్ని కోట్ల ఆస్తులు గుర్తించడంతో కృష్ణదాస్‌పై కూడా ఏసీపీ దృష్టి సారించిందనే వార్తలు జిల్లాలో గుప్పు మంటున్నాయి? పీ ఎ కోట్లకు పడగెత్తితే ..అమాత్యుల సంగతి ఏంటా అన్న వాదనలు వినిపిస్తున్నాయిఆ క్రమంలో తప్పు చేసిన వాళ్లకు శిక్ష పడాల్సిందేనని ధర్మాన కృష్ణదాస్ అంటున్నారు. కానీ ప్రభుత్వం కక్ష సాధింపుకు చర్యలకు దిగితే అది కరెక్ట్ కాదంట. ఈ రోజు మీరు కక్షసాధింపులకు దిగితే.. రేపు మా ప్రభుత్వం వస్తుందని ఆయన హెచ్చరిస్తుండటం విశేషం. ఏదేమైనా తన పై ఏసీబీ దాడులు చేసుకోవచ్చని అంటున్నారట..తన తాత ముత్తాతలు నుంచి తమకు ఆస్తులు ఉన్నాయని . ఉన్న ఫలంగా తాము ఆస్తులు కూడా బెట్టలేదని కృష్ణ దాస్ చెప్తున్నారంట. అయిత బయటకి గంభీరంగా ఉన్నా.. ధర్మాన కృష్ణ దాస్ భయపడుతున్నట్లే కనిపిస్తుందని సన్నిహితులు అంటున్నారు.

## జగన్ అరాచక పాలన చేశారు

నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా మారుస్తామని మంత్రి నారాయణ చెప్పారు. వచ్చే ఏడాది మార్చిలోగా పార్కులు, సెంట్రల్ డివైడర్లను అందంగా ముస్తాబు చేస్తామని తెలిపారు. కొత్తగా 16 పార్కులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. నెల్లూరుకు చెందిన దాతల సహకారాన్ని కూడా తీసుకుంటామని... దాతలు పార్కులను దత్తత తీసుకోవాలని కోరారు. నగరంలో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఐదేళ్ల పాటు జగన్ అరాచక పాలన చేశారని, నియంతలా పాలించారని... జగన్ పాలనలో ప్రజలు ఎంతో ఇబ్బందిపడ్డారని నారాయణ అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో నారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.

## నా ఎస్సీ, నా ఎస్టీ అంటూనే వెన్నుపోటు

-మొదటిపేజీ తరువాయి



బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌గా, ప్రతిభా భారతిని శాసన సభ స్పీకర్‌గా చేసిన ఘనత టీడీపీదే అని చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీగా దళిత బిడ్డ కాకి మాధవరావును, ఎస్సీ కమీషన్‌ను ఏర్పాటు చేసి జస్టిస్ పున్నయ్యను నియమించడం ద్వారా అంబేద్కర్ స్ఫూర్తితో నాడు చంద్రబాబు పని చేశారని వెల్లడించారు. నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా ఎన్టీఆర్ ఉండగానే అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి గౌరవించారన్నారు. గత తెలుగుదేశం హయాంలో ఎస్సీ సబ్ ప్లాన్‌ను సమర్థవంతంగా అమలు చేస్తే, గత వైసీపీ పాలనలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను కూడా దారి మళ్ళించారని మండిపడ్డారు. “నా ఎస్సీ, నా బీసీ, నా ఎస్టీ అంటూ 27 దళిత స్కీమ్స్‌ను రద్దు చేసి దళితులకు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెన్నుపోటు పొడిచారన్నారు. ఒక దళిత వ్యక్తిని వైసీపీ ఎమ్మెల్సీ చంపేసి, ఇంటికి డోర్ డెలివరీ చేస్తే, అతనికి సన్మానం చేసిన ఘనుడు జగన్ అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. “నా తండ్రి పేరుపై పాలకొల్లులో 101 సార్లు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశాం. ధర్మారావు ఫౌండేషన్ పేరిట 24 సార్లు రక్తదానం చేశాను. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ప్రతి ఏటా కార్యక్రమం నిర్వహిస్తున్నాం” అని తెలిపారు. గత ఐదేళ్లలో దళిత స్కీమ్‌లను జగన్ రద్దు చేశారని మండిపడ్డారు. దళితుల ద్రోహి వైఎస్ జగన్ అంటూ వ్యాఖ్యలు చేశారు. దళితులకు పార్లమెంట్లో , అసెంబ్లీలో ఉన్నత పదవులు ఇచ్చింది టీడీపీనే అని గుర్తుచేశారు. ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పాటయిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

## గ్లోబల్ హబ్‌గా ఏపీ

-మొదటిపేజీ తరువాయి

పనులు చేసుకునే పరిస్థితికి వచ్చాం. నదుల అనుసంధానంతో నీటి కొరత ఉండదు. ఆహార ఉత్పత్తులు, సరఫరాలో గ్లోబల్ హబ్‌గా ఏపీ మారబోతోంది. అరకు కాఫీకి అంతర్జాతీయంగా గుర్తింపు ఉంది. రాష్ట్రానికి ఉన్న వనరుల్లో అధిక తీరప్రాంతం ఒకటి. పెట్టుబడులతో వస్తున్న వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నాం”అని చంద్రబాబు అన్నారు. నదుల అనుసంధానంతో నీటి కొరత అనేదే ఉండదు. ఆహార ఉత్పత్తులు, సరఫరాలో గ్లోబల్ హబ్ గా ఏపీ మారబోతోందని తెలిపారు. అరకు కాఫీకి అంతర్జాతీయంగా గుర్తింపు ఉందని అన్నారు. రాష్ట్రానికి ఉన్న వనరుల్లో తీరప్రాంతం ఒకటని, తీర ప్రాంతాన్ని పారిశ్రామికంగా పరుగులు పెట్టిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెరగడంతో పాటు రాష్ట్రా ఆదాయం గణనీయంగా పెరుగుతుందని వెల్లడించారు. గత ప్రభుత్వ నిర్వాకంతో వచ్చిన అనేక సమస్యలను అధిగమిస్తున్నామని, . సెకండ్ క్వార్టర్ లో, దేశ గ్రోత్ రేట్ 8 % అయితే, ఆంధ్రప్రదేశ్ గ్రోత్ రేట్ 8.75% కి వచ్చామని తెలిపారు.

## ఏపీలో ఇంటర్ పరీక్షల నిర్వహణపై కసరత్తు

ఏపీలో ఈ ఏడాది ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించాలని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఈ తేదీల్లో ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం పరీక్షలు నిర్వహించాలని తమ ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. అలాగే మార్చి 10 నుంచి ఇంటర్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ నిర్వహించాలని నిర్ణయించారు. ఇక మానవ విలువలు, నైతికత పరీక్ష ఫిబ్రవరి 1, 3వ తేదీల్లో నిర్వహించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ప్రభుత్వం నుంచి ఆమోదం లభించిన వెంటనే ఇంటర్ ఎగ్జామ్ షెడ్యూల్ విడుదల కానుంది.

## త్వరలోనే ఆ స్కాములను బయట పెడతాం




**అమరావతి:** వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డిపై రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి కేసుల్లో అడ్డంగా బుక్కైన విజయసాయి రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి అడ్డదిడ్డంగా మాట్లాడితే సహించేది లేదని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం మొత్తాన్ని జగన్ రెడ్డి నాశనం చేశారని మండిపడ్డారు. తోడు దొంగలు, జైలు పక్షుల గత ఐదేళ్ల దోపిడీ బయట పడుతుందనే భయంతో ఇష్టానుసారం మాట్లాడుతున్నారని అన్నారు. చంద్రబాబు వయసు గురించి మాట్లాడే ముందు ఆయన రాష్ట్రం కోసం పడుతున్న తాపత్రయం గురించి మాట్లాడే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. 74 ఏళ్ల వయసులో కూడా చంద్రబాబు రాష్ట్రానికి పెట్టుబడుల కోసం నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు.రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా రోజులో 18 గంటలకు పైగా శ్రమిస్తున్నారన్నారు. యువకుడు అని చెప్పుకునే జగన్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేశారని ధ్వజమెత్తారు. విజయసాయి సహా వైసీపీ బ్యాచ్ మొత్తానికి ప్రజలే బడితే పూజ చేస్తారని హెచ్చరించారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అన్ని రంగాల్లో కుంభకోణాలు తప్ప ఎక్కడైనా అభివృద్ధి ఉందా అని నిలదీశారు. రైస్ స్కాం, కాకినాడ పోర్టులో స్కాం బట్టబయలు కావడంతో వెన్నులో వణుకు మొదలైందని అన్నారు. త్వరలోనే ఆ స్కాములను బయట పెడతామని హెచ్చరించారు. ఇప్పటికే 12 సీబీఐ, 9 ఈడీ కేసుల్లో ఉన్న జగన్ రెడ్డి, విజయ సాయి రెడ్డి లాంటి వారు ఉన్నారని చెప్పారు. వారు చంద్రబాబు గురించి మాట్లాడే కనీస అర్హత లేదని గుర్తుంచుకోవాలన్నారు. వాళ్ల అరాచకానికి ప్రతిఫలంగా ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని అన్నారు. లేకుంటే ప్రజలే తన్ని తరిమే రోజులు వస్తాయని హెచ్చరించారు. చంద్రబాబు గురించి మాట్లాడే ముందు విజయ సాయి రెడ్డి తనపై ఉన్న కేసుల గురించి సమాధానం చెప్పాలని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నించారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

## మంత్రి నారా లోకేష్ ను కలిసిన రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్



**(షణ్ముఖ వెలుగు, విజయవాడ, డిశంబర్ 6)**

ఈ రోజు విజయవాడ ఉండవల్లి నివాసంలో రాష్ట్ర విద్యా శాఖ మరియు ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కు చైర్మన్ గా నియమించినందుకు మౌలానా ముస్తాక్ అహ్మద్ గారు లోకేష్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ. ఈనెల 9వ తేదీన ఉదయం విజయవాడ నగరంలోనీ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రమాణస్వీకారనికి తప్పకుండా హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.

# మొక్కుబడి విచారణతో అవినీతి వెలుగు చూసేనా?

### ఇలా వచ్చారు....అలా వెళ్ళారు....

### ఏమీ జరుగుతుందోనని చర్చించుకుంటున్న ప్రజలు



**(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, డిశంబర్ 6)**

గ్రామ స్వరాజ్యం సాధన ఎట్లా ఉన్నా గ్రామ రాజ్యాల (గ్రామ పంచాయితీ)లలో ప్రభుత్వ నిధులు పెద్ద సంఖ్యలో పక్కదారి పడుతూ దుర్వినియోగం అవడం చూస్తుంటే సాధిస్తున్న అభివృద్ధికి అద్దం పడుతుంది. ప్రకాశం జిల్లాలో ఇటీవల కాలంలో ఒంగోలు డివిజన్ సింగరాయకొండ, ఉప్పుగుండూరు వంటి గ్రామ పంచాయితీ ల కోవలోకి జరుగుమల్లి మండలం తూమడు గ్రామ పంచాయితీ లో చోటు చేసుకుంది. ఆరోపణలు, ఫిర్యాదులు, విచారణలు సాధారణం అయ్యాయి దాని తో జిల్లా పంచాయితీ అధికారి, పంచాయితీ కలెక్టర్ విచారణ కి ఆ సించడం జరిగిపోతుంది. ఎందుకు విచారణ కి ఆదేశించారు విచారణ లో ఏమీ తేలుతుంది అనేదాని కన్న విచారణ మొక్కుబడిగా జరగడం పై సర్వత్ర ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామ ప్రభుత్వాల (పంచాయితీ)లో రాజకీయ ప్రాధాన్యతలు చోటు చేసుకోవడం తో అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల పై ప్రతిపక్ష నాయకత్వం ఫిర్యాదులు చేయడం సాధారణం. ప్రస్తుత గ్రామ పంచాయితీ సర్పంచ్ వాసా విజయలక్ష్మి, గ్రామ పంచాయితీ కార్యదర్శి మౌనిక రెడ్డి లు కోటి రూపాయలకు పైగా ప్రభుత్వ, పంచాయితీ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని దాని పై విచారణ జరిపి నిధుల జమ చేయించడం తో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయితీ కలెక్టర్, జిల్లా పంచాయితీ అధికారి కి ఫిర్యాదు చేయడం జరిగింది. దానితో కలెక్టర్ పంచాయితీ ఆదేశాలతో జిల్లా పంచాయితీ అధికారి కనిగిరి డివిజనల్ పంచాయితీ అధికారి శోభన్ బాబు ను విచారణ అధికారి గా నియమించారు. దానితో విచారణ అధికారి శోభన్ బాబు తూమడు గ్రామ పంచాయితీ కార్యాలయం లో విచారణ చేపట్టారు. విచారణకు వచ్చిన అధికారులు ఎందుకు వచ్చారో, ఏమి విచారించారు ఏమీ నిగ్గు తేల్చారు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న గా ప్రజలు చర్చించుకుంటున్నారు.

# భూ సమస్యల పరిష్కారం చూపడమే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)**

క్షేత్ర స్థాయిలో వున్న భూ సమస్యలకు పరిష్కారం చూపే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నుండి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం సంతనూతలపాడు నియోజకవర్గం, చీమకుర్తి మండలం, ఇలపావులూరు గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్‌తో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో వున్న భూ సమస్యలకు పరిష్కారం చూపే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుండి జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 826 గ్రామా పంచాయతీల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించేలా షెడ్యూలు ను రూపొందించడం జరిగిందన్నారు. ఈ రోజు జిల్లా వ్యాప్తంగా 38 గ్రామ పంచాయతీల్లో రెవెన్యూ సదస్సులు జరుగుచున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో గ్రామా ప్రజల నుండి వచ్చిన అర్జీలకు రసీదు ఇవ్వడం తో పాటు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం (తరువాయి 4లో...)



# ఇచ్చిన హామీని నెరవేర్చిన మానవత సంస్థ చైర్మన్ ముువ్వల పార్థసారధి




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 6)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పెయింట్ వేయిస్తానని బిజెపి రాష్ట్ర నాయకులు, పొదిలి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ ముువ్వల పార్థసారధి హామీ ఇచ్చారు. ఆయన ఇచ్చిన హామీ మేరకు విగ్రహాల పెయింటింగ్‌కు అయిన ఖర్చును విగ్రహ కమిటీకి ఆయన అందజేశారు. దీంతో అంబేద్కర్ వర్ధంతి రోజున ఆ విగ్రహాలు సుందరంగా తీర్చిదిద్దబడ్డాయి. దీంతో ఆ విగ్రహాలను చూసి సంతోషం వ్యక్తం చేస్తూ ముువ్వల పార్థసారధిని పలువురు ప్రశంసలు, అభినందనలు తెలియజేశారు.

# భూకబ్జాదారుల పాపం పండే రోజు దగ్గర్లోనే ఉంది

### గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దేందుకే రెవెన్యూ సదస్సులు

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, డిశంబర్ 6)**

గత ప్రభుత్వం రెవెన్యూ శాఖ అడ్డాగా చేసుకుని చేసిన తప్పులను సరి చేసేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేశారని, ఈ సదస్సుల ద్వారా గత ప్రభుత్వంలో ఇబ్బందులు పడ్డ ప్రతి ఒక్కరూ వారి సమస్యను పరిష్కరించుకోవచ్చని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వెలిగండ్ల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ కబ్జాదారుల పాపం పండే రోజు దగ్గరకు వచ్చిందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో భూ(భక్షన) రక్షణ చట్టమంటూ జగన్మోహన్‌రెడ్డి అమలు చేసి భూ వ్యవస్థను, రెవిన్యూను శాఖను కొత్త చట్టాలు తీసుకొచ్చి అస్తవ్యస్తం చేశారన్నారు. వాటిని చక్కదిద్ది అసలైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూసేందుకు కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను రాష్ట్ర వ్యాప్తంగా 30 రోజులు పాటు నిర్వహించేందుకు ఆలోచన చేయడం జరిగిందన్నారు. గతంలో వైకాపా ప్రభుత్వం పై ఎవరైనా మాట్లాడితే కేసులు పెట్టడం, భూములు స్వాధీనం చేసుకోవడం, రికార్డులు మార్చడం, వన్‌బి లు మార్చేయడం వంటి వాటితో భయపెట్టారన్నారు. దీంతో ఎంతో మంది బాధితులు ఇబ్బంది పడ్డారన్నారు. వాటన్నింటి లెక్క తేల్చి అసలైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూసేందుకు రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అసైన్డ్ భూములు, భూ కబ్జాలకు పాల్పడిన వారందరికీ ఖబడ్దార్ అని హెచ్చరించారు. ఇక నుంచి అసలైన లబ్ధిదారులకు, బీసీలకు అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం శ్రద్ధ చూపుతుందన్నారు. ఇది మంచి ప్రభుత్వం అని ముందే చెప్పాం... దాని ప్రకారం ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఇక నుంచి కబ్జాదారులకు బ్యాండ్ బాజా తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా మీ మనస్సాక్షి కనిపిస్తే ఆక్రమణ భూములను ప్రభుత్వానికి అప్పగిస్తే కొంతైనా శిక్ష నుంచి ఉపశమనం కలిగించే అవకాశం ఉందన్నారు. అటుగా ఆలోచన చేయాలని, లేని పక్షంలో తగిన విధంగా చర్యలు ఉంటాయని కందుల తనదైన శైలిలో హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, మాజీ ఏఎంసి చైర్మన్ (తరువాయి 4లో...)



# ఉప్పుగుండూరులో భారీగా రేషన్ బియ్యం పట్టివేత

- ఓ రైస్ మిల్లుపై అధికారుల మెరుపు దాడి
- భారీగా దాచిన బియ్యం నిల్వలు
- సీజ్ చేసిన ఆర్డీవో లక్ష్మీప్రసన్న
- అర్ధరాత్రి వరకు కొనసాగిన సోదాలు

4

# 300 బస్తాలు రేషన్ బియ్యం పట్టివేత

### లారీని అదుపులోకి తీసుకున్న ఎస్ఐ కె అంకమ్మ

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 6)**

శుక్రవారం రోజున మధ్యాహ్నం సమయంలో లారీలో అక్రమంగా పిడిఎస్ రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారని ఉలవపాడు పోలీసు వారికి సమాచారం అందింది. దీంతో ఉలవపాడు పోలీసులు స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి ఉలవపాడు నార్త్ బైపాస్ కొల్లూరుపాడు సమీపంలో నెల్లూరు నుండి ఒంగోలు వైపు వెళుతున్న లారీని, లారీకి ముందు వెళ్తున్న కారుని ఆపి విచారించారు. కావలిలోని రైస్ మిల్లులో సుమారు 300 బస్తాల పిడిఎస్ రైస్‌ని లోడ్ చేసుకుని తరలిస్తున్నామని చెప్పారు. దీంతో లారీని, కారుని అందులో ఉన్న నలుగురిని అదుపులోనికి తీసుకొని ఉలవపాడు స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.





# భూ సమస్యల పరిష్కారం చూపడమే లక్ష్యం





రుగుతుందన్నారు. వచ్చిన అర్జీల్లో సత్వరం పరిష్కారం చూపే అవకాశం వుంటే, వెంటనే సంబంధిత అర్జీను పరిష్కరించడం, సత్వరం పరిష్కారం చూపలేకపోతే నిర్దిష్టమైన గడువు లోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో 298 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ పూర్తి కాగా, ఆ గ్రామాల్లోనే ఎక్కువ భూ సంబంధింత సమస్యలపై ఆర్జీలు రావడం జరిగిందన్నారు. అలాగే మిగతా గ్రామాల్లో కూడా భూ సమస్యలపై అర్జీలు రావడం జరిగిందన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే మీ కోసం కార్యక్రమంలో కుడా ఎక్కువగా రెవెన్యూ, భూ సంబంధిత సమస్యలపై అర్జీలు వస్తున్నాయని, ఈ అర్జీల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు వేదిక కానున్నదని అన్నారు. నెల రోజుల పాటు జరిగే రెవెన్యూ సదస్సులను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో పటిష్టంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించుటకు ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందన్నారు. ఈ గ్రామానికి సంబంధించి మీ కోసం కార్యక్రమంలో 31 అర్జీలు రావడం జరిగిందని, వీటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని, తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామ ప్రజలకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్ మాట్లాడుతూ, భూ సమస్యలన్ని పరిష్కరించడానికే ప్రభుత్వం ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. భూసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం జవాబుదారీతనంతో పనిచేస్తుందన్నారు. భూ సమస్యలతో ప్రజలు బాధపడుతున్నట్టు గుర్తించిన ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందన్నారు. సమస్యల పరిష్కారం కొరకు కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరిగే పనికి రాష్ట్ర ప్రభుత్వం స్వస్తి పలికిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మి ప్రసన్న, మండల ప్రత్యేక అధికారి, డ్వామా పిడి జోసఫ్ కుమార్, రెవెన్యూ సదస్సుల ఉద్దేశ్యాన్ని, ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బ్రహ్మయ్య, ఎంపిడిఓ రాఘవేంద్ర, వివిధ శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించిన ఎక్సైజ్ అధికారులు





**(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 6)**

కంభం ప్రొబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బందితో కలిసి అర్ధవీడు మండలంలోని పాపినేనిపల్లి, చెంచుగూడెం గ్రామాలలోని అనుమానిత ప్రదేశాలలో దాడులు నిర్వహించగా నాటు సారాయి తయారీకి సంబంధించిన ఎటువంటి పదార్థాలు మరియు వస్తువులు కనుగొనబడలేదు. అంతటా సదరు గ్రామస్తులతో అవగాహన కార్యక్రమం నిర్వహించి ఎవరైనా నాటు సారాయి తయారు చేసినట్లయితే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని అదేవిధంగా వారి మీద భవిష్యత్తులో పీడీ యాక్ట్ లు కూడా పెడతామని చెప్పారు. గ్రామస్తులకు గ్రామంలో ఎవరైనా నాటు సారాయి తయారు చేసినట్లయితే ఎక్సైజ్ పోలీసు వారికి తెలియపరచవలసినదిగా ప్రజలను కోరారు. అదే విధంగా వారికి కంభం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మొబైల్ నెంబర్ ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో కంభం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, ఎస్ కొండారెడ్డి, సిబ్బంది రంగారావు, నాగేశ్వరరావు, పోలీస్ భాష పాల్గొన్నారు.

## భూకబ్జాదారుల పాపం పండే రోజు దగ్గర్లోనే ఉంది



చప్పిడి రామలింగయ్య, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, మాజీ మండలపార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు ముప్పా కాటంరాజు, కాశిరెడ్డి, భీమా, శ్రీకాంత్, బ్రహ్మారెడ్డి, చెన్నారెడ్డి, బసవరెడ్డి, గురవయ్య, జయరాం, వెంకీ, గురుమలి, తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పుగుండూరులో భారీగా రేషన్ బియ్యం పట్టివేత







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)**

నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరులో భారీగా రేషన్ బియ్యాన్ని అధికారులు ఆకస్మికంగా దాడి చేసి పట్టుకున్నారు. గ్రామంలోని గంగమ్మ హోటల్ సెంటర్ వద్ద మట్టిగుంట రోడ్డులోని ఓ రైస్ మిల్‌లో అక్రమంగా పెద్ద ఎత్తున దాచి ఉంచిన రేషన్ బియ్యం బస్తాలను ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో తహసీల్దార్ కె ప్రవీణ్ కుమార్, రెవెన్యూ సిబ్బంది గురువారం అర్ధ రాత్రి దాడులు చేసి స్వాధీనం చేసుకొన్నారు. రైస్ మిల్లు నిర్వాహకులు మిల్లు తాళాలు తీసేందుకు సహకరించకపోవడంతో రెవెన్యూ సిబ్బంది తాళాలు పగులగొట్టారు. అనంతరం ఆర్డీవో, ఇతర అధికారులు రైస్ మిల్లులోని గదులలోకి ప్రవేశించారు. అక్కడ గోతాలు మార్చని సుమారు 3 వేలకు పైగా రేషన్ బియ్యం బస్తాల నిల్వలు గుర్తించారు. మరో గదిలో పాలీష్ చేసి ఉంచిన లూజు బియ్యం నిల్వలను పరిశీలించి ఆర్డీవో సీజ్ చేశారు. సదరు రేషన్ మిల్లులో రేషన్ బియ్యాన్ని పాలీష్ చేసి తరలిస్తున్నట్లుగా అధికారులు గుర్తించి అర్ధరాత్రి వరకు సోదాలు కొనసాగాయి. పట్టుబడిన బియ్యం విషయాన్ని కలెక్టర్‌కి సమాచారం అందించినట్లు ఆర్డీవో తెలిపారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి ధైర్యం అందించిన కూటమి ప్రభుత్వం

**పెద్దారవీడు బాధిత కుటుంబాలకు చెరో రూ.5 లక్షల చెక్కును పంపిణి చేసిన ఎరిక్షన్ బాబు, విద్యుత్ శాఖ అధికారులు**





**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, డిసెంబర్ 6)**

మండలంలో గురువారం విద్యుత్ షాక్ తో మృతి చెందిన పెద్దారవీడు గ్రామానికి చెందిన ఒంటేరు నాగరాజు, సంకుల రంగారావు కుటుంబాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు,విద్యుత్ శాఖ అధికారులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం చెరో 5 లక్షల చొప్పున 10 లక్షల రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని బాదితులకు ఆర్థిక సాయం అందించారని ఎరిక్షన్ బాబు తెలిపారు. వారి కుటుంబానికి, పిల్లలను భవిష్యత్తులో ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసరావు, దర్శి డిఈఈ పి శ్రీనివాసులు, ఏఈ, ఇతర విద్యుత్ శాఖ అధికారులు, మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, గొట్టం శ్రీనివాసరెడ్డి, జెడ్డా రవి, దొడ్డ విజయభాస్కర్ రెడ్డి, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి





**(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 6)**

కంభం మండలం కందులాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని సినిమా హాల్ సెంటర్ లో బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శు క్రవారం షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు దళితరత్న కాటమాల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో మీ వాళు ళ్ళ అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కాటమల చెన్నకేశవరావు మాట్లాడుతూ200 సంవత్సరాలు ఏళ్ల బానిస బతుకులు బతికిన భారతదేశాన్ని పాలించటానికి అంబేద్కర్ రాజ్యాంగం తప్పనిసరి అయింది ఆనాటి ప్రధాని నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్ మౌలానా ఆజాద్ లాంటి వారికి అంబేద్కర్ తన రాజ్యాంగం ముసాయిదా అందించడం జరిగినది విభిన్న భాషలు సంస్కృతులు కులాలు, మతాలు ప్రాంతాలు కలిగిన భారతదేశాన్ని పాలించడానికి అనుకూలమైన రాజ్యాంగాన్ని అంబేద్కర్ రూపొందించారు ప్రపంచ దేశాల రాజ్యాంగాలను ఆవుపాసన పట్టిన భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించడానికి విదేశీ రాజ్యాంగ నిపుణులు కూడా మెచ్చుకున్నారు. రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల్లో అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని పూర్తి చేయడం జరిగింది అని అన్నారు. అలాగే ఇటువంటి మహానుభావుడిని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలిసిన అవసరం గుర్తుపెట్టుకోవాలని అన్నారు. కందులాపురం సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర అలాగే ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర వర్ధంతి సందర్భంగా నివాళులర్పించ డం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మండల తహసీల్దార్ కిరణ్ కుమార్, అలాగే ఎంపీడీవో వీరభద్రాచారి, ఎంఈఓ మాలాద్రి,ఎంపీపీ తులసమ్మ, కందులాపురం సర్పంచి రజనీ,రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రెటరీ పగడాల పాండు ,కలాం, , కమిటీ సభ్యులు సుభాష్ సుమన్ దేవిడ్ అబ్రహం,సీఐటీయూ కంభం మండల కన్వీనర్ షేక్. అన్వర్ మరియు తదితర నాయకులు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి ప్రసంగించి నివాళులర్పించడం జరిగింది.

# అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకుసాగాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశం కోసం చేసిన సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ వారి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం ఒంగోలులోని హెచ్.సి.ఎం.కళాశాల సెంటర్, కలెక్టర్ కార్యాలయం కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, పలు సంఘాల నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని వారు దేశం కోసం చేసిన సేవలను, త్యాగాలను మనందరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని అభివృద్ధికి కృషిచేయాలన్నారు. రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ ఈ రోజు భారతదేశం అభివృద్ధి పథంలో ఉందంటే మహనీయులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం వల్లనే నని అన్నారు. వారి కృషి వల్లనే నేడు నన్నీ వర్గాల ప్రజలకు సముచిత న్యాయం కలుగుతూ పేద బడుగు బలహీన వర్గాల జీవితాల్లో ప వెలుగులు వచ్చాయన్నారు. వారు అందించిన అభివృద్ధి,సంక్షేమ స్ఫూర్తిని కొనసాగిద్దామన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్ మాట్లాడుతూ, ఈ రాజ్యాంగ రచనతో పాటు రిజర్వేషన్ సౌకర్యం కల్పించిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు రిజర్వేషన్ ఫలాలు అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, డా. బి.ఆర్ అంబేద్కర్ మహిళల హక్కుల కోసం ఎంతో కృషి చేశారన్నారు. అంబేద్కర్ ఏ ఒక్కరికో చెందిన వ్యక్తి కాదని, ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ కు ప్రపంచ దేశాల్లో కూడా ఘనంగా గౌరవం దక్కుతోందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎస్సి కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి అంజల, వివిధ దళిత సంఘాల నాయకులు, ప్రతినిధులు నీలం నాగేంద్ర, దాసరి శివాజి, చప్పిడి వెంగళరావు, సుజాన్ మాదిగ, గంటా సుబ్బారావు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కాపురం మండల టీడీపీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 6)**

మార్కాపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజులరెడ్డి జన్మదిన వేడుకలు స్వగ్రామమైన మార్కాపురం మండలంలోని దరిమడుగు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యేకందుల నారాయణరెడ్డి, నియోజకవర్గ టీడీపీ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ వేడుకల్లో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# 11, 12 తేదీల్లో నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా

### జాతీయ కార్యవర్గ సమావేశాలు విజయవాడలో

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)**

దేశంలో పెద్దది, దశాబ్దాలుగా పాత్రికేయుల సంక్షేమం కోసం పనిచేస్తున్న నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) జాతీయ కార్యవర్గ సమావేశాలు డిసెంబర్ 11, 12 తేదీల్లో విజయవాడలో జరగనున్నాయని ఎన్ యూ జే కి అనుబంధంగా రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) వీటిని నిర్వహిస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు ఎండి వి ఎస్ ఆర్ పున్నంరాజు, ప్రధాన కార్యదర్శి ఎం యుగంధర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 11వ తేదీ ఉదయం 10:30 గంటలకు విజయవాడ కనకదుర్గమ్మ వారధి పక్కనే ఉన్న విజయవాడ క్లబ్ లో జరిగే ఈ సమావేశాలకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కే రఘురామకృష్ణం రాజు ముఖ్యఅతిథిగా హాజరవుతారని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కే పార్థసారథి ప్రధాన ఉపన్యాసం చేస్తారని వారుఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర గనులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ , బిజెపి పక్ష నేత పి విష్ణుకుమార్ రాజులు అతిథులుగా హాజరుకానున్నారు. రాష్ట్ర ఎన్జీవో నేత ఏ విద్యాసాగర్, ఎన్ యూ జే అధ్యక్షులు రాస్ బిహారి, ప్రధాన కార్యదర్శి ప్రదీప్ తివారీ , కోశాధికారి అరవింద్ సింగ్, జాతీయ ఉపాధ్యక్షులు శివకుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. దేశవ్యాప్తంగా 20కి పైగా రాష్ట్రాల నుంచి ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరై దేశవ్యాప్తంగా పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి తీర్మానాలు చేస్తారని తెలిపారు.

## డాక్టర్ అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఎస్ఐ నరసింహారావు





(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 6)
పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న గాయత్రి కోచింగ్ సెంటర్ లో శుక్రవారం బహుజన పరిరక్షణ సమితి దాసరి యోబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కంభం ఎస్ఐ నరసింహారావు ముఖ్య అథిధి గా పాల్గొని నివాళులు అర్పించారు. ఎస్ ఐ మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపిచ్చారు. ఆయన త్యాగాలను విస్మరించరాదని అన్నారు.కార్యక్రమంలో అంబేద్కర్ కమిటి రాష్ట్ర అధ్యక్షులు అరుణ్ దీప్, మైనార్టీ నాయకులు దాదా, వేశపోగు బాలు, విశ్రాంత సిటిఓ ప్రసాద్, బి. రాజేష్, కొత్తపల్లి విజయ్ కుమార్, వి రమేష్, అల్లూరయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని బలహీనపరిస్తే... మా ప్రాణాలైనా త్యాగం చేస్తాం

### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తులసిరెడ్డి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, డిసెంబర్ 6)
ప్రపంచంలో ఏ దేశానికి లేనంత బలమైన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వ్రాశారని. రాజ్యాంగం ప్రతి మనిషి యొక్క హక్కులు, బాధ్యతలు. ప్రతి సామాజిక వర్గం సమాజం పట్ల ఏ విధంగా ఉండాలో కులంకషంగా తెలియజేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నరేడ్డి తులసి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వై.పాలెం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో ఈ బలమైన రాజ్యాంగాన్ని బలహీనపరిచే విధంగా కొన్ని దుర్మార్గ శక్తులు బయలుదేరి మనిషి ఆర్థిక మూలాలను రిజర్వేషన్ మూలాలను బలహీన పరుస్తున్నాయని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని గుర్తుచేశారు.రాజ్యాంగాన్ని బలహీనపరిస్తే మా ప్రాణాలనైన త్యాగం చేస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలి, ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ సైదా,ప్రకాశం జిల్లా ఇన్చార్జ్ గౌతు సత్యేంద్ర బాబు, అసంఘటిత కార్మికుల కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు కే కృష్ణారెడ్డి, సంత నూతనపాడు సమన్వయకర్త పాలపర్తి విజ్ఞేష్ రాజు,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ ప్రవీణ్ కుమార్, కాసిం,ఖలీల్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలితంగానే స్వేచ్ఛ, సమానత్వం

### జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)
భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలితంగానే స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం అమలవుతుందని జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నగరఅధ్యక్షులు పసుమర్తి గోపీచంద్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరి రవిబాబు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు కావటం లేదని లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందని అన్నారు. వాస్తవాలను మాట్లాడే ప్రతిపక్షాల గొంతును నొక్కుతూ అక్రమ కేసులు బనాయించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టిన హింసించిన భయపడేది లేదని రాజ్యాంగ హక్కు అయిన న్యాయం, ధర్మం వైపు ప్రజలు నిలబడతారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటారి శంకర్, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదేన్న, బొట్ల సుబ్బారావు, కటారి ప్రసాద్, నేరుసుల రాము, బడుగు ఇందిరా, మీరావలి, క్రాంతి కుమార్, చిన్నతోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించింది

### పరిశ్రమలు, పోర్టును సైతం వైసీపీ నేతలు కబ్జా చేశారు
### రెవెన్యూ సదస్సులో మంత్రి పొంగూరు నారాయణ ఫైర్







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 6)
వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని మంత్రి పొంగూరు నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.. పరిశ్రమల దగ్గర నుంచి పోర్టుకు దాకా అన్నిటినీ వైసీపీ నేతలు కబ్జా చేశారని మండిపడ్డారు.రెవెన్యూ శాఖలో గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దేందుకే సీఎం చంద్రబాబు రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టారని ఆయన వెల్లడించారు.. బాలాజీ నగర్‌లోని కళ్యాణ మండపంలో జరిగిన రెవెన్యూ సదస్సులో కలెక్టర్ ఆనంద్, ఆర్డీఓ అనూష తో కలిసి ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను స్వీకరించి.. వారికి త్వరితగతిన న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు.. సామాన్యులను భయభ్రాంతులకు గురి చేస్తూ.. వైసీపీ నేతలు వేల ఎకరాల భూములను కబ్జా చేశారని విమర్శించారు.. గ్రామీణ ప్రాంతాల దగ్గర నుంచి పట్టణ ప్రాంతాల దాకా.. కోట్ల విలువ చేసే భూములను వారు హస్తగతం చేసుకున్నారని మండిపడ్డారు. రెవెన్యూ శాఖలో ఉండే లోపాలను సరిదిద్ది.. నిజమైన అర్హుడుకే న్యాయం చేసేలా రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ను తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రజల ఆస్తిని కాపాడేందుకే సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.. ప్రభుత్వ భూములను కబ్జా చేసినా.. ప్రైవేట్ ఆస్తులను లాకున్నా.. వారిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ కింద కేసు నమోదు చేసి.. పది నుంచి 14 ఏళ్ల జైలు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలను నెల రోజుల్లోనే అధికారులు పరిష్కరిస్తారన్నారు. ప్రజా సమస్యల పరిష్కరించే విధంగా చట్టాన్ని తీసుకొచ్చిన ముఖ్యమంత్రికి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మంత్రి నారాయణ స్పష్టం చేశారు. వీలైనంత త్వరగా భూ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితోనే మా పయనం

### రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు
### కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, డిశంబర్ 6)
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మార్కాపురం పట్టణంలోని కోర్టు సెంటర్'లోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముందు చూపు రాజనీతి వలన ప్రజలందరికీ స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం వంటి వాటిని కల్పించడం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల వారు స్వేచ్ఛగా బ్రతుకుతున్నారని అన్నారు. కానీ నేటి పాలకులు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి పాలించడం ద్వారా అనాగరిక చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అధికారులకు రావడం ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేస్తూ పాటిస్తూ ప్రజలందరికీ మెరుగైన సేవలు అందించగలుగుతుందని అందుకు అనుగుణంగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కోసం తామంతా సైనికుల్లా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షేక్ రెహానా, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి బొద్దు సతీష్, మార్కాపురం నియోజకవర్గ నాయకులు షేక్ సుభాని, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామయ్య, షేక్ ఇస్మాయిల్, ముళ్ళ జిలాని, షేక్ మదీ షేక్ సుల్తానా, పట్టణ కాంగ్రెస్ నాయకులు షేక్ నాగూర్, కొనకలమిట్ల పార్టీ అధ్యక్షులు ఇమ్మానియేల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకర్లపూడి వేణుగోపాల రాజు తదితరులు పాల్గొన్నారు

## మాజీ సిఎం జగన్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, అన్నా కృష్ణచైతన్య



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, డిశంబర్ 6)
తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు వారి తనయుడు అన్నా కృష్ణ చైతన్య శుక్రవారం కలిసారు. తాజా రాజకీయ పరిస్థితులు, నియోజకవర్గ పరిధిలో పార్టీ పటిష్టత, తదితర అంశాల పై జగనన్నకు వారు వివరించారు.

# జిల్లాలో ఘనంగా 62వ హెూంగార్డుల వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

### పోలీసుశాఖ మెరుగైన సేవలందించుటలో హెూంగార్డుల తోడ్పాటు అనిర్వచనీయం
### శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పలు రకాల విధుల్లో హెూంగార్డుల పాత్ర కీలకం
### హెూంగార్డుల సంక్షేమానికి పలు పథకాలు అమలు చేస్తున్నాం
### ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్











(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 6)
62వ హెూంగార్డు వ్యవస్థాపక దినం సందర్భంగా శుక్రవారం ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ముఖ్య అతిథిగా పాల్గొని గౌరవ వందనం స్వీకరించి, హెూంగార్డ్స్ అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 1963 సంవత్సరంలో హెూంగార్డ్ వ్యవస్థ ఆవిర్భవించినదని, ప్రకాశం జిల్లాలో మొత్తం 774 హెూంగార్డులు విధులు నిర్వహిస్తూన్నారని, వారిలో 691 పురుషులు, 83 మహిళలు ఉన్నారని తెలిపినారు. హెూంగార్డు పోలీసు శాఖలో అంతర్భాగమని, వెన్నెముక వలే నిలచి విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తున్నారని, వారు శాంతిభద్రతల పరిరక్షణలో, బందోబస్తు, నేర నియంత్రణ, విపత్తు సమయంలో, ట్రాఫిక్ నియంత్రణలో కానిస్టేబుల్స్ తో పాటుగా కష్టపడుతూ విధులు నిర్వహిస్తున్నారని దాని వలన పోలీస్ శాఖ యొక్క పనితీరు చాలా వరకు పెరిగిందని కొనియాడారు. మహిళా హెూం గార్డ్ లు వివిధ పోలీస్ స్టేషన్ లో మరియు డయల్ 112, మహిళా పోలీస్ స్టేషన్ లో మరియు టెక్నికల్ విభాగాలలో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు.ప్రకాశం జిల్లా ఎస్పీ హెూంగార్డుల సంక్షేమ కోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నామని వాటిలో భాగంగా కోపరేటివ్ క్రెడిట్ సొసైటీని, డిజిటల్ గుర్తింపు కార్డు, పోలీస్ క్యాంటిన్ కార్డ్, నెలకు రెండు రోజులు వేతనంతో కూడిన సెలవులు ఇస్తున్నామని, మహిళా హెూంగార్డులకు మూడు నెలలు వేతనంతో కూడిన ప్రసూతి సెలవు మంజూరు చేస్తున్నామని, హెూం గార్డ్ లకు పోలీస్ రిక్రూట్ మెంటు సంబంధించి సివిల్ పోలీస్ లో 15% కోటా ,ఏపీఎస్పీలో 25% కోటా కల్పిస్తున్నామని, హెూంగార్డ్ కో-అపరెటివ్ సొసైటీ ద్వారా 444 మందికి 50 వేల రూపాయల చొప్పున లోన్ మంజూరు చేయడం జరిగిందని, అదేవిధంగా లక్ష రూపాయలు పెంచిన తరువాత 272 మందికి లోన్ ఇవ్వటం జరిగిందన్నారు. హెూంగార్డ్ ల కుమార్తె పెళ్ళికి మరియు మెడికల్ సహాయార్థం రూ.5000 ఇవ్వటం జరుగుతుందని, విధి నిర్వహణలో రిటైర్ హెూంగార్డ్స్ కు, మరణించిన హెూంగార్డ్స్ కుటుంబాలకు ఒకరోజు వేతనముతో స్వచ్ఛందముగా ఐదు లక్షల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందచేయటం జరుగుతుందని, సంక్షేమంలో భాగంగా వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. వారికి ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఇటీవల జిల్లాలోని కనిగిరి పియస్ లో విధులు నిర్వహిస్తున్నహెూంగార్డు దొంగతనం చేసి పారిపోతున్న వ్యక్తిని పట్టుకున్నాడని జిల్లా ఎస్పీ గారు ప్రశంసించారు. అదేవిధంగా విధినిర్వహణలో బాగా పనిచేసిన వారికి క్యాష్ రివార్డ్స్, ప్రశంసా పత్రాలను ఇవ్వటం జరుగుతుందన్నారు. చాలా మంది ప్రతిభావంతులు ఉన్నారని, విద్య అర్హత కలిగిన వారు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోని, పదిమందికి ఆదర్శంగా నిలవాలని, అదేవిధంగా ఆరోగ్యం, కుటుంబం మరియు ఉద్యోగానికి కూడా ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సమాజసేవలో పోలీసులతోపాటు హెూంగార్డులు అహర్నిశలు పనిచేస్తున్నారని, అదేవిధంగా నీతి, నిజాయితీ,అంకితభావంతో పనిచేస్తూ హెూంగార్డ్ వ్యవస్థకు మరియు పోలీస్ శాఖకు ఇంకా మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా పనిచేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పెరేడ్ కమాండర్ గా వ్యవహరించిన జి.హనుమంతరావు గారికి, జిల్లా ఉత్తమ సేవలు అందచేసిన 14 మంది హెూంగార్డ్స్ కు ప్రశంసా పత్రాలను అందచేసినారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి ఆర్.టి.సి బస్టాండ్ వరకు హెూంగార్డు వ్యవస్థాపక దినోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ(అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామిరెడ్డి, ఆర్ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ప్రజల ఆపద్బాంధవుడు డాక్టర్ అంబేద్కర్
# ఏకేయూలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి మాత్రమే కాకుండా అణగారిన వర్గాల ప్రజల ఆపద్బాంధవుడు అని ఆంధ్రకేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి అన్నారు. శుక్రవారం స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీ సెమినార్ హాల్ నందు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్ విభాగం కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఏ.కే.యూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వి.సి ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ భారతావనిలో పదవులు చేపట్టిన అనేక మంది నాయకులు సాధించలేని ఘనతను డాక్టర్ అంబేద్కర్ సాధించి ప్రపంచ మేధావిగా కీర్తింప బడినట్లు ఆయన పేర్కొన్నారు.రెండు సబ్జెక్టుల్లో పిహెచ్.డి పొందిన అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి,మేధావి మాత్రమే కాకుండా ధైర్యశాలి కూడా అని పుస్తకంలో ఉన్న సమాచారాన్ని నేరుగా ఆకళింపు చేసుకుని తాను సముపార్జించిన విజ్ఞానాన్ని భారతావని అభివృద్ధి కోసం వినియోగించడం జరిగిందని తెలిపారు.రాజ్యాంగం రచనలో ఆయన పొందుపరిచిన కొన్ని ఆర్టికల్స్ గురించి వి.సి ప్రొఫెసర్ మూర్తి ప్రస్తావిస్తూ నేటి కాలంలో సదరు నిభందనలు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడు తున్నాయని అన్నారు.ఆనాటి రోజుల్లో డాక్టర్ అంబేద్కర్ మూక్ నాయక్ అనే పత్రికను స్థాపించి సదరు పత్రిక ద్వారా ప్రజల లోను ముఖ్యంగా అణగారిన వర్గాల ప్రజానీకం లోనూ చైతన్యాన్ని నింపేందుకు కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా చిన్న.పెద్దా అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, హక్కులను కల్పించడంతో బాటు లెజెండరీ లీడర్ గా, ప్రపంచ మేధావిగా గుర్తింపు పొంది నేటి తరం యువతకు మార్గ నిర్దేశనం అయ్యారని అన్నారు.



డాక్టర్ అంబేద్కర్ చాలా పేదరికంలో జన్మించినప్పటికి లక్ష్య సాధనలో ముందుకు వెళ్ళి ప్రపంచ దేశాలలో సైతం ఘన కీర్తిని సంపాదించిన డాక్టర్ అంబేద్కర్ మరణించి 67 సంవత్సరాలు గడిచినప్పటికీ భారతావని యావత్తూ నేడు ఆయన చేసిన సేవలను కొనియాడటం జరుగుతోందని ప్రొఫెసర్ హరిబాబు పేర్కొన్నారు. బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన.మహనీయుడు అంబేద్కర్ అని, ఆయా ప్రజానీకానికి అవసరమైన అభివృద్ధి అనేది పెన్ను - పుస్తకం ద్వారా సమాజాన్ని మార్చ గలిగిన శక్తి విద్య ద్వారా యువతకు కలుగుతుందని చాటి చెప్పిన ఘనత ఆయనకే దక్కిందని ఏ.కే.యూ సిడిసి డీన్ ప్రొఫెసర్ సోమ శేఖర తెలియజేసారు. అంతేకాకుండా నైతికంగా, సామాజికంగా ప్రజలు, విద్యార్థులు ప్రస్తుత సమాజంలో ఏ విధంగా వృద్ధిచెందాలో డాక్టర్ అంబేద్కర్ జీవిత విశేషాలను తెలుసుకోవడం ద్వారా అవగాహన ను పెంపొందించు కోవచ్చునని ఆయన అన్నారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, రీసెర్చి విభాగం కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలా మణి మాట్లాడుతూ డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ తాత్వికుడు,మహనీయుడు మాత్రమే కాకుండా దళిత, బహుజనుల,తాడిత,పీడిత ప్రజల ఆశాజ్యోతి అని, ఆయన చూపిన మంచిని గ్రహించి సమాజాభివృద్ధికి ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆనాటి రోజుల్లో డాక్టర్ అంబేద్కర్ కుల వివక్షకు గురయ్యారని అయినప్పటికీ ఆయన దీక్ష, పట్టుదలతో ఆయన ముందుకు వెళ్ళి ప్రపంచ దేశాలలో మేధావిగా ప్రశంసలు అందు కున్నారని ఆమె కొనియాడారు. ఆనాటి కాలంలో దళిత,పీడిత ప్రజానీకం ఎదుర్కొన్న సమస్యలను,సామాజిక పరమైన వ్యత్యాసాలను ఉన్నవ లక్ష్మీ నారాయణ రచించిన మాలపల్లి అనే నవలలో సుస్పష్టంగా వివరించడం జరిగిందని ప్రొఫెసర్ నిర్మలా మణి పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు, ఏ.కే.యూ ఎన్.ఎస్.ఎస్. సమన్వయ కర్త డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ దళిత, బహుజనుల అభివృద్ధి కోసమే కాకుండా భారతావని వృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని, ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా నేటి యువత ఆయన చూపిన మార్గంలో నడిచి సమాజాభివృద్ధి లో భాగస్వాములు కావాలని, ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికీ లక్ష్య సాధన ఎంతో ముఖ్యమని, నిర్దేశించుకున్న లక్ష్య సాధన కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో పలువురు అధ్యాపకులు తమ ప్రసంగాలలో భారతావని నిర్మాణంలో అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వి.సి ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి,సిడిసి డీన్ ప్రొఫెసర్ సోమ శేఖర,ఎంబిఏ విభాగం హెచ్.ఓ.డి డాక్టర్ బి పద్మజ, ఇంజనీరింగ్ విభాగం ఇన్చార్జి డాక్టర్ ఆర్ శ్రీనివాస్ తో పాటుగా పలువురు అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ,విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.చివరగా ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ వందన సమర్పణతో కార్యక్రమం ఘనంగా ముగిసింది.

# ఎంఆర్‌పీఎస్, ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి








(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 6)

ప్రకాశం జిల్లా పొదిలిలో ఎంఆర్‌పీఎస్, ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఏబీఎం పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసరెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు, సబ్ఇన్స్పెక్టర్ వి వేమన, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, గొట్లగట్టు సర్పంచ్ పెరిక సుఖ్ దేవ్ పాల్గొన్నారు. ముందుగా ముఖ్య అతిధులు, ఎంఆర్‌పీఎస్, ఎంఈఎఫ్ నాయకులు కలసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రాం ల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం దళిత నాయకులు గురిజాల రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిధులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యొక్క గొప్పతనాన్ని, సేవలను, ఆయన జీవిత చరిత్రను గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా అందరికి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్పొదిలి మండల నాయకులు మంచికల కోటేశ్వరరావు, గాలిముట్టి రమేష్, ఎల్. పద్మారావు, ఎంఆర్‌పీఎస్నాయకులు వేల్పుల నెహెమ్యా, ముక్కర కిరణ్, గురిజాల శాంత కుమార్, ఆదిమూలపు రవి, గాలిముట్టి సురేష్, బూదాల మోజెస్ బెంజిమెన్, గంగవరపు నాగులు, మల్లెల శ్యాం, కరాటాపు ఐజక్, దారా రమేష్, గురిజాల దీపక్, బాలసాని జడ్సన్, వేల్పుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలేభావితరాలకు స్ఫూర్తి

## మాచర్ల టౌన్ ఎస్ఐ సంధ్యారాణి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, డిసెంబర్ 6)

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలే భావితరాలకు స్ఫూర్తి దాయకమని మాచర్ల టౌన్ ఎస్సై సంధ్యారాణి అన్నారు. ఈరోజు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని అంబేద్కర్ పార్కు నందు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం, జగ్జీవన్ రామ్ చర్మకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి మాట్లాడారు. ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమానికి దళిత బ హుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ అధ్యక్షత వహించి మాట్లాడుతూప్రపంచమంతా గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని,అంటరానితనం కుల వివక్ష నిర్మూలనకు కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని, ఆర్థిక సామాజిక రాజకీయ సమానత్వం కోసం, మహిళా హక్కుల కోసం వారి అభ్యుదయ కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన ఆశయాలను సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని సమసమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. జగ్జీవన్ రామ్ చర్మకారుల సంక్షేమ సంఘం మాజీ మాచర్ల టౌన్ అధ్యక్షుల కందుల రవి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు కొనసాగించినప్పుడే మనుషులు మహనీయులు అవుతారని అన్నారు.బీసీ సంఘం మాచర్ల నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కొరదల జ్యోతి మాట్లాడుతూ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనటం గర్వంగా ఉందని ప్రతి ఒక్కరు కుల నిర్మూలన కోసం పోరాడాలని ,అది విద్య ద్వారానే సాధ్యపడుతుందని అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు.ఎం సి పి ఐ యు గురజాల డివిజన్ కార్యదర్శి మాచవరపు నాగేశ్వరావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద వర్గాల కోసం, కులాలకు మతాలకు అతీతంగా రాజ్యాంగం రచించి ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా జీవించాలని రాజ్యాంగంలో హక్కులను పొందుపరచటం జరిగిందన్నారు.బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు విజయకుమార్ మాట్లాడుతూ అన్ని సంఘాలు పార్టీలు కలిసి అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని జరుపుకోవడం హర్షనీయమని బడుగు బలహీన వర్గాలకు,ఈ భారతదేశానికి అంబేద్కర్ అందించిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు.ఈకార్యక్రమంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మాచర్ల టౌన్ ఎస్ఐ సంధ్యారాణి మేడం తో ,ప్రజా సంఘాల నాయకులంతా కలిసి పూలమాలలు వేసి జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం. వర్ధిల్లాలి అంబేద్కర్ ఆలోచన విధానం అంటూ నినాదాలు చేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాచర్ల టౌన్ ఎస్సై సంధ్యారాణి,దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్,బీసీ సంఘంమాచర్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కొరదల జ్యోతి,జగ్జీవన్ రామ్ చర్మకారుల సంక్షేమ సంఘం మాచర్ల మాజీ అధ్యక్షులు కందుల రవి, ఎం సిపిఐయు గురజాల డివిజన్ కార్యదర్శి మాచవరపు నాగేశ్వరరావు,బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాధికార పోరుమాని రిజర్వేషన్ల చీలిక పోరు చేస్తున్న దళితులు

## అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమంలో దళిత నేత నీలం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)

రాజ్యాధికారానికి రాని జాతి అంతరించి పోతుంది అని అంబేద్కర్ అన్నట్లు, దళితులు రాజ్యాదికార పోరు మరచి పోయి రిజర్వేషన్ వర్గీకరణ పోరు లో మునిగి పోయారని దళిత హక్కుల పరిక్షణ అధ్యక్షుడు నీలం నాగేంద్ర ఆవేదన చెందారు. వేలాది ఏండ్లుగా కొనసాగుతున్న మనుస్మృతి అంటలని కులాలకు మానవ హక్కులు కల్పిస్తూ భారతదేశ రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టిన మహాత్ముడు అంబేద్కర్ అన్నారు. భారతదేశంలోని మహిళలందరికీ ఆస్తి హక్కు విద్య హక్కు ను ఉండాలని పార్లిమెంట్ హిందూ కోడ్ బిల్లు ప్రవేశ పెట్టిన మహిళ విమోచకుడు అంబేద్కర్ అన్నారు, 18 సంవత్సరములు నిన్న మహిళకు 21 సంవత్సరాల నిండిన పురుషులకు కుల మత వివక్ష లేకుండా చదువు ఆస్తి తో సంబంధం లేకుండా ఒక ఓటు ఒక విలువ రాజ్యాంగంలో కల్పించిన ప్రజాస్వామ్య పరిరక్షకుడు అంబేద్కర్ మాత్రమేన్నారు.50 ఏండ్లు అంబేద్కర్ విస్మరించిన రాజకీయ పార్టీలు దళితుల చైతన్యంతో అంబేద్కర్ ను గుర్తించడం ప్రారంభించారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం అమలయ్యే పార్లమెంటులో కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ ఫోటో గాని, విగ్రహం గానీ పెట్టలేదన్నారు. భోజన సమాజ్ పార్టీ నేత కాన్సిరాం రాజకీయ చైతన్యానికి మనువాద పార్టీలు అన్ని ఎస్సీ ఎస్టీ బీసీలపై కక్ష పెట్టుకున్నాయన్నారు. సబ్సిడీ రుణాలకే పరిమితం కాక రాజ్యాధికారం లో కూడా వాటా కావాలని డిమాండ్ చేయడం పై ఎస్సీ, ఎస్టీ, బీసీలపై కక్ష కట్టారన్నారు. ఒక దశలో రాజ్యాంగం మార్చాలని ఆర్ఎస్ఎస్ శక్తులు ఆందోళనలు చేశారన్నారు. పెరిగిన జనాభాకు అనుకూలంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఇంతవరకు పెంచలేదన్నారు. కానీ మోడీ ప్రభుత్వం ఎకనామికల్ వీకర్ సెక్షన్‌కు రిజర్వేషన్లను ఎటువంటి సర్వే లేకుండా పార్లమెంట్లో ఆమోదించి అగ్రకులాలకు రిజర్వేషన్లు దోచిపెడుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీల కంటే 20% తక్కువ మార్కులు వచ్చిన వారికి కూడా మెడిసిన్ సీట్లు ప్రభుత్వ ఉద్యోగాలు వస్తున్నాయిన్నారు. వేలాదిగా ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు అగ్రకుల పాలకులు భర్తీ చేయటం లేదన్నారు. దళితులు రాజ్యాధికార పోరు చేయకుండా దళితుల మధ్య వర్గీకరణ చిచ్చు పెట్టారన్నారు. ఐదుగురు సభ్యుల సుప్రీంకోర్టు రిజర్వేషన్లు వర్గీకరణ చెల్లదు అని తీర్పు ఇస్తే మోడీ ప్రభుత్వంలో ఏడుగురు సభ్యుల ధర్మాసనం వర్గీకరణ తోపాటు ఎస్సీ, ఎస్టీలకు క్రిమిలేయర్ వర్తింపచేయాలని తీర్పునివ్వడం అంబేద్కర్ రాజ్యాంగానికి అపహాసం చేసినట్టేన్నారు. కావున కేవలం రిజర్వేషన్ వర్గీకరణ ఊరికే అంకితం కాకుండా ఎస్సీ ఎస్టీ రాజ్యాంగ హక్కులు రాజ్యాధికారా పోరుకు పిలుపునిచ్చారు స్థానిక నీలం పాలెం అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన 68 వ వర్ధంతి కార్యక్రమంలో గిరిజన నాయకులు గంటా సుబ్బారావు మరియు మాల మహానాడు నాయకులు దార అంజయ్య, దేవరపల్లి రమణయ్య, ఏలూరి శ్రీనివాసరావు, కసుగుర్తి ప్రసాద్, కాకుమార్ రవి, తదితరులు ఉన్నారు.



# డాక్టర్ చీరుతోటి జీవన్‌కు జన్మదిన శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)

ఒంగోలులోని వెంకట రమణ హాస్పిటల్ నందు ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ చీరుతోటి జీవన్‌ని కలసి జన్మదిన శు భాకాంక్షలు శివాజీ తెలిపారు. పేదలు, బడుగు బలహీవర్గాలకు నిరంతరం సేవలు అందిచేవారని, అంతేగాక రామ దూత స్వామి ఆశీస్సులతో ప్రజల కోసం ఎన్నో సేవలందిస్తున్నారని, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు దాసరి శివాజీ, పట్టణ అధ్యక్షుడు కసుకుర్తి రజిని కాంత్ తెలిపారు.

# ప్రతి అర్జీని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ఎరిక్షన్ బాబు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, డిసెంబర్ 6)

యర్రగొండపాలెం మండలం మురారిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనీ భూ సమస్యలు, రెవిన్యూ పరిధిలోని సమస్యలను తక్షణమే పరిష్కరించుకునే వేదికగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను తక్షణమే అధికారులు పరిష్కరించేందుకు కృషి చేస్తారని తెలిపారు. ప్రజల నుండి సమస్యలను అర్జీల రూపంలో తీసుకొని తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ బాల కిశోర్, టీడీపి మండల పార్టీ అధ్యక్షుడు చేకూరి సుబ్బయ్య, మాజీ ఎంపీటీసీ చిట్యాల వెంగలరెడ్డి, పోక వెంకట సుబ్బయ్య, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 6)

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాలకు అనుగుణంగా రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కనిగిరి నందు ఒంగోలు బస్టాండ్ దగ్గర బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నేలపాటి రాజు మాదిగ ,కనిగిరి నియోజకవర్గ ఇంచార్జ్ రావినూతల కోటయ్య మాదిగ, కనిగిరి మండల, టౌన్ అధ్యక్షులు మాసిపోగు బాబు మాదిగ ,కనిగిరి మండల ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు ఇంటూరు కిరణ్ మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు ఇంటురి లాజర్ మాదిగ , వెలిగండ్ల మండల అధ్యక్షులు గూడూరు శేఖర్ మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు కుమ్మరి గుంట దేవిడ్ మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు డ్యూటీకి దానియేలు మాదిగ, జుటికే రామయ్య మాదిగ, పల్లెపోగు యోహాన్ మాదిగ, స్టూడియో మనోహర్, కుమ్మరి కుంట రాజు మాదిగ, సిఎస్పురం ఎమ్మార్పీఎస్ మండల నాయకులు సగిలి చిట్టిబాబు మాదిగ, తగరం గుంటేయ్య మాదిగ, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కనిగిరి గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఆరోగ్యం ఉన్న వారికి పండ్లు, బ్రెడ్ సుమారు 50 మందికి అందజేశారు.

## టిడిపి ఆధ్వర్యంలో ఘనంగాఅంబేద్కర్ వర్ధంతి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల, డిసెంబర్ 6)
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కొప్పునూరు బహుజన సమాజ్ పార్టీ కార్యాలయం లో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గుండాల శ్రీనివాసరావు యాదవ్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని, దేశం లో కొన్ని శక్తులు అంచెలంచెలుగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తీసి వేయాలని కుట్రలు చేస్తున్నాయి, దీనిని ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటిలు అంబేద్కర్ వాదులు అడ్డుకొని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలిసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఏరా సామి జకరయ్య ,కలివేల సాల్మన్ రాజు, ఎలిశయ్య, పెద్ద రాములు, ఆనంద్ రావు, కలివల మరియాదాసు. ముఖ్యమైన నాయకులందరూ తదితరులు పాల్గొన్నారు.

## పేరెంట్స్ మీటింగ్ ఏర్పాట్లపై ఎంఈవోల పరిశీలన





(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 6)
మండలంలోని రావిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల, ఎస్ఎస్ఎస్ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల, కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నాయక్ వీధిలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాల,చౌక్ సెంటర్లోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలాల్లో మెగా పేరెంట్,టీచర్ మీటింగ్ ఏర్పాట్లను ఎంఈవోలు శ్రీ బి.మాల్యాద్రి , టి.శ్రీనివాసులు,ఆకస్మికంగా తనిఖీలు చేసారు. తల్లిదండ్రులకు,ప్రజా ప్రతినిధులకు ఆహ్వాన పత్రికల పంపిణీ, విద్యార్థుల ప్రగతి పత్రాల సంసిద్ధత,సృజనాత్మక ప్రదర్శనలు, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, డొక్కా.సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాల విశిష్టతా తదితర ఏర్పాట్లపై ఆరాతీశారు. సందర్శించిన అన్ని పాఠశాలల్లో సిద్ధం చేస్తున్న ఏర్పాట్లపై ఎంఈఓలు సంతృప్తిని వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శనివారం నిర్వహించే మెగా పేరెంట్,టీచర్ సమావేశాలను ఘనంగా నిర్వహించాలని, పాఠశాల విద్య సమగ్ర స్వరూపాన్ని తల్లిదండ్రులు అర్థం చేసుకునేలా వివరించాలని,ఆరోజు అన్ని కార్యక్రమాలను చిత్రీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీలు, విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ కు కాకాణి ఘన నివాళి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 6)
మహనీయుడు, మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళు లర్పించారు.సృష్టిలో సూర్య, చంద్రులు ఉన్నన్ని నాళ్లు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రజల హృదయాల్లో శాశ్వతంగా, చిరస్థాయిగా ఉండిపోతారన్నారు. అంబేద్కర్ తన చిన్నతనం నుండి కుల వివక్ష, అంటరానితనం లాంటి ఎన్నో దురాగతాలను భరించి, భారత దేశంలో అత్యంత ఉన్నత స్థాయికి ఎదిగి, మహనీయుడిగా కీర్తించబడినారన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి , డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు నిరంతరం శ్రమించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి , ముఖ్యమంత్రిగా పేద, దళిత, బడుగు, బలహీన వర్గాలకు అన్ని విధాలా అండగా నిలిచారు. చంద్రబాబు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసినట్లే, అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకొని 125అడుగుల విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించి, తర్వాత పట్టించుకోలేదు. జగన్మోహన్ రెడ్డిముఖ్యమంత్రి కాగానే, విజయవాడ నడిబొడ్డున స్వరాజ్ మైదానంలో ఆంధ్రులు అందరూ గర్వించే విధంగా, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించి, దేశానికే ఆదర్శంగా నిలిచారు.మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మహనీయుడు అంబేద్కర్ ఆశయ సాధన కోసం జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరం కలిసికట్టుగా కృషి చేస్తామన్నారు.

# పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే వెలుగొండ ప్రాజెక్టుతోనే ప్రాజెక్టుకు 2000 కోట్ల కేటాయిస్తేనే మొదటి దశ పూర్తి

### 394 కోట్లు పాత బకాయిలకే సరిపోతాయని ప్రభుత్వంపై మండిపాటు
### సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 6)
పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి. గురునాథం అధ్యక్షుత వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ అక్టోబర్ 8వ తేదీన సీపీఐ ఆధ్వర్యంలో మార్కాపురంలో వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడానికి నిధులు కేటాయించాలని, వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్య పరిష్కరించాలని కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించామన్నారు. 15వ తేదీన విజయవాడలో ఆర్థిక శాఖ మంత్రి పర్యావుల కేషవ, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఆధ్వర్యంలో కలిసామన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నేను వెంటనే వెలుగొండ ప్రాజెక్టు సందర్శనకు వచ్చి అక్కడ పరిస్థితులను పరిశీలించి, ప్రాజెక్టు కావలసిన నిధులు మీద సమీక్షించి చిత్తశుద్ధితో ప్రాజెక్టు పూర్తికి కృషి చేస్తానని సీపీఐ బృందానికి హామీ ఇచ్చారని తెలిపారు. అలాగే 29వ తారీఖున జిల్లాలోని మంత్రులు ఎమ్మెల్యేలు వెలుగొండ ప్రాజెక్టును సందర్శించారు. మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా అధికారులు ఇచ్చారని తెలిపారు. తదనంతరం ప్రవేశపెట్టే బడ్జెట్లో 2000 కోట్లు కేటాయించాలని జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించామని తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు ఇస్తారని ఆశతో ఉన్న సందర్భంలో నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా నిరాశకు గురి చేసిందన్నారు. జిల్లాలోని ప్రాజెక్టులన్నింటికీ 414 కోట్లు కేటాయించారు. అందులో వెలుగొండ ప్రాజెక్టుకు 394 కోట్లు కేటాయించారు. వెలుగొండ ప్రాజెక్టుకు 394 కోట్లతో ప్రాజెక్టు పూర్తవుతుందా, ప్రారంభమవుతుందా, ఎందుకు కేటాయించారు అంటే కాంట్రాక్టర్లకు ఉన్న బకాయిలకు కూడా సరిపోని అన్నారు. మంత్రి వెలుగొండ ప్రాజెక్టును నవంబర్ లోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కానీ ప్రాజెక్టు పనులు ప్రారంభమవుతయా, కావా అని చాలా ప్రశ్నార్థకంగా మారిందన్నారు. పశ్చిమ ప్రాంత ప్రాణప్రదమైన వెలుగొండ ప్రాజెక్టు గత ప్రభుత్వాలు గత కొంతకాలంగా నిర్లక్ష్యానికి గురి చేశాయన్నారు. ఈ ప్రభుత్వమైనా పూర్తి చేస్తుందని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న ప్రజానీకానికి మొన్న బడ్జెట్లో ప్రాజెక్టుకు 394 కోట్లు కేటాయించడం చాలా బాధాకరమని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టుకు రెండువేల కోట్లు కేటాయిస్తేనే మొదటి దశ పూర్తవుతుందని ఆయన అన్నారు. ఈ ప్రాంతం సస్యశ్యామలం కావడానికి అవకాశం ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టులలో వెలుగొండ ప్రాజెక్టు ప్రధానంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మీద ఎంతో ఆశతో రాష్ట్ర ప్రజలు గెలిపించాలని ప్రజల ఆశలను అడియాశలు చేయకుండా వెలుగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడానికి కావలసిన నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ టీ5 కాలువను పుల్లలచెరువు వరకు పొడిగించాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, రైతు సంఘం నియోజకవర్గ నాయకులు మన్నే సాంబశివరావు, యర్రగొండపాలెం మండల కార్యదర్శి నక్కా తిరుపతయ్య, వై వెంకట శివయ్య, నూర్జహాన్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో వాతావరణ ప్రేరిత వలసల నివారణ చర్యల పై ఎంపీ మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)
దేశంలో వాతావరణ సంబంధిత వలసల సమస్యపై పరిశోధన, సర్వే, ఆధ్యయనం, దాని ప్రభావం, ప్రభావిత ప్రదేశాలు, సమస్యను అడ్డుకొనే చర్యలు, ఖర్చు చేసిన నిధులు, పునరావాస చర్యలు, బాధిత కుటుంబాల పిల్లలకు రెసి రెసిడెన్సియల్ విధ్య మరియు అవగాహన పెంపుదల గురించి ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పుల శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ సమాధానమిస్తూ వలసలనేవి ఆర్థిక, సాంఘిక, రాజకీయ, పర్యావరణ, ఇతర కారకాల వలన సంభవించునని, ఇవి తాత్కాలికం లేక శాశ్వతం - స్వలపకాలికం లేక దీర్ఘకాలికం అనేది స్థానభ్రంశ కారణాలపై ఆధారపడి ఉండునని తెలిపారు.దేశంలో వాతావరణ మార్పులు, వలసల ప్రేరేపణకు సంబంధించి స్థాపించబడిన ఆధ్యయనం దేశంలో ఏదీ లేదని, అయితే పర్యావరణంలో తీవ్రమైన మార్పులు మరియు సంఘటనలను పర్యవేక్షించిన అనేక ఆధ్యాయనాలను శాస్త్రం కూడా నిర్ధారించి, ఇది మరింత సంక్లిష్టమయిన అంశమని మరియు ప్రస్తుతం అభివృద్ధి చెందుచున్నదని తెలిపిందని తెలిపారు. ఉపశమనం, కోలుకోవడం, పునరావాసం తదితర చర్యలు విపత్తు నిర్వహణ చట్టం 2005 నిబంధనలు, జాతీయ - రాష్ట్రాల విపత్తుల నిర్వహణ అధారిటీల మార్గదర్శకాలు, ఆదేశాల ప్రకారం నిర్వహించబడునని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల నేపంధ్యంలో రాష్ట్రాల విపత్తుల నిర్వహణ నిధితో నిర్ణయించిన నిభంధనతో రాష్ట్రాలు సహాయక చర్యలను నిర్వహిస్తాయని, అదనపు సహాయాన్ని జాతీయ విపత్తు సహాయ నిధి నుండి అందించబడునని కేంద్ర మంత్రి తెలిపారు.

## ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)
ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం చీమకుర్తి సామాజిక వైద్యశాలలో సుమారు రూ.20 లక్షలతో ఏర్పాటు చేసిన రక్త నిల్వ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, స్థానిక ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్‌తో కలసి ప్రారంభించి రక్త నిల్వకేంద్రంలో ఏర్పాటు చేసిన మూడు భారీ రిఫ్రిజరేటర్లు, ఇంక్యుబేటర్, ఆటోక్లేవ్ పరికరాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, వైద్యాదికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ సూరి బాబు, ఎపిఎంఎస్ఐడిసి ఈఈ విజయభాస్కర్, ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఆసుపత్రి వైద్యులు, తదితరలు పాల్గొన్నారు.





## భూ సమస్యలను త్వరలో పరిష్కరించాలి

### రెవెన్యూ శాఖను ఆదేశించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 6)
పొదిలి మండలం మల్లవరం గ్రామంలోని రెవిన్యూ సదస్సులో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని పలు భూ సమస్యలను శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు. వెంటనే గ్రామం లోని భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ శాఖ సిబ్బందికి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సులు విజయవంతం చేయాలన్నారు. ఈ ప్రభుత్వంలో ఉద్యోగస్తులకు జీతాలు, పెన్షన్ దారులకు ప్రతినెలా ఒకటో తారీకున పెన్షన్ పడుతుందని, అది ముఖ్యమంత్రి చంద్రబాబు గొప్పతనమన్నారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, మండల తెలుగుయువత అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, మల్లవరం గ్రామ నాయకుడు వెంకట్రావు, తెలుగుదేశం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.









## బిఎస్ఎన్ఎల్ ఆఫీస్‌లో అంబేద్కర్ వర్ధంతి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)
దళిత సంఘాలు, బిఎస్ఎన్ఎల్, ఎలక్ట్రికల్ మాల ఉద్యోగుల ఆధ్వర్యంలో ప్రపంచ ప్రధమ మేధావి భారత ప్రజల ఆశాజ్యోతి, నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ లో వున్న అంబేద్కర్ విగ్రహము దగ్గర సభ నిర్వహించి, పూలతో ఘన నివాళులు అర్పించారు.అనంతరం వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు.కార్య క్రమం లో దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్ర , దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు , అంబేద్కర్ ఆశయ సమాజ్ జాతీయ అధ్యక్షులు దండేల. కృష్ణ , మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు దాసరి శివాజి, గిరిజన బహుజన రాష్ట్ర అధ్యక్షులు గంటా సబ్బారావు ,సీనియర్ రాజకీయ నాయకులు ఎద్దు శశి కాంత్ భూషణ్ , మాల మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమూరి ప్రకాశ్ , మాల ఉద్యోగులు చిదితోటీ సుధీర్ బాబు,ఎన్ఎఫ్‌టీఈసర్కిల్ సెక్రటరి కర్లపూడి అంజయ్య, సెక్రటరి యెరిచర్ల. సుబ్రమణ్యం, మాల ఉద్యోగులు పైనం ఆరోగ్యం జగన్నాధం మురళీ మోహన్, దాసరి ఆశీర్వాదం, మాల ఉద్యోగుల పట్టణ అధ్యక్షులు కందుల శ్రీనివాసరావు, మాల సంఘాల జేఏసీ ఒంగోలు డివిజన్ అధ్యక్షులు చవల పీటర్‌పాల్, బీఎస్ఎన్‌డీజీఎం, బీఎస్ఎన్ఎల్ డీఈ తాడికొండ రవికుమార్ , ఏవో కంచర్ల కిరణ్ కుమార్, కోటేశ్వరరావు, లింగాళ ఆంజనేయులు, బిఎస్ఎన్ఎల్ ఎస్‌డీఈ ఎం సురేంద్ర, విజయారా బీఎస్ఎన్ఎల్ డీఈఅజీర్, విశ్రాంత ఉద్యోగులు అంగలకుర్తి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.దీ1

## హెచ్‌సీఎం కళాశాల వద్ద అంబేద్కర్ విగ్రహానికి పలువురు నివాళి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)
ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక హెచ్‌సీఎం కళాశాల ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆయన వెంట గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుబ్బారావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, రిటైర్ డిఈఓ మధుసూదన్ రావు, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ యువకుని బలవన్మరణం కేసును ఎస్సీ,ఎస్టీ యాక్ట్ గా మార్చాలి

## పొదిలి ఎస్ఐతో నీలం నాగేంద్ర డిమాండ్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 6)

పది నెలల క్రితం పొదిలిలో ఇతర కులాల చే వేధించబడి మాగులూరి రవి అనే మాదిగ యువకుని బలవన్మరణం కేసులో చార్జీ షీట్ వేయాలని దళిత హక్కుల పరిక్షణ అధ్యకులు నీలం నాగేంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం హతుడు మాగులూరి రవి భార్య సలోమీ, బంధువులతో కలిసి పొదిలి పోలీసు స్టేషన్లో లో ఎస్సై వేమన తో కలిసి మాట్లాడారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 7వ తేదీన పొదిలి టైలర్స్ కాలనీ లో మాగులూరు రవి అనే మాదిగ యువకుడు బి.సి కులానికి చెందిన ఒక మహిళతో అక్రమ సంబంధ వేధింపులకు మాధవి అనే మహిళ ఇంట్లో ఊరు వేసుకొని బలవన్మరణం చెందాడన్నారు. ఈ ఘటన ప్రిబ్రవరి 7 వ తేదీన జరుగగా పొదిలి పోలీసు వారు క్రైమ్ నెం 35/2024 అనుమానస్పద కేసుగా నమోదు చేసారన్నారు. 33 సంవత్సరాలు కలిగిన మాగులూరి రవి బి.సి కులానికి చెందిన మాధవి అనే మహిళతో సహజీవనం చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో తన సంపాదనను ఆమె కుటుంబానికి వేచించేవారన్నారు రవి కుటుంబ సభ్యులు కూడా సదరు మహిళ తో అక్రమ సంబంధం వదులుకోవాలని నచ్చ చెప్పారు. ఈ క్రమంలో మాధవి భర్త భాస్కర్ మరియు వాళ్ల బంధువులు కొందరు రవి ఇంటికి వచ్చి రవిని చంపుతామని బెదిరించి వెళ్లారు. మాధవి ఇంటికి వైపు వెళ్లొద్దు అని చెప్పిన రవి ఇంట్లో నుంచి



డబ్బులు బంగారం తీసుకుని మరలా మాధవి ఇంటికి వెళ్లాడు రాత్రి ఇంటికి రాలేదు తీరా చూస్తే మాగులూరి రవి తన సహజీవనం చేస్తున్న మాధవి ఇంట్లో శవమై తేలాడు తన చావుకి కారణం తురిమెళ్ళ నరసింహచారి మరియు మాధవి భర్త భాస్కర్ అని సూసైడ్ లెటర్ రాశాడు. తన వద్ద డబ్బు బంగారం తీసుకుని మాధవి నరసింహాచారి తో సన్నిహితంగా ఉంటుందని నరసింహచారి నన్ను డబ్బులు అడిగితే చంపుతానని బెదిరించినట్లు సూసైడ్ లెటర్ లో రాసి మరి మాధవి ఇంట్లో ఉరివేసుకొని చనిపోయాడు. మాగులూరి రవి శవానికి పొదిలి ప్రభుత్వ వైద్యశాలలోనే పోస్టుమార్టం జరిగింది. అప్పటినుండి పొదిలి ఎస్ఐ మాగులూరి రవి యొక్క పోస్ట్మార్టం రిపోర్ట్ తెపించలేదన్నారు. బాధితులు భార్య బంధువులు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగిన ఎవరూ పట్టించుకోలేదన్నారు. అంతట తమకు న్యాయం జరగాలని ఒంగోలులో ఉన్న దళిత నేత నీలం నాగేంద్రను ఆశ్రయించారన్నారు అంతట నీలం నాగేంద్ర వెంటనే పొదిలి పోలీస్ స్టేషన్ కు వచ్చి సర్కిల్ ఇన్స్పెక్టర్ కలిశారు పోస్టుమార్టం రిపోర్టు ఇంకా రాలేదని సీఐ తెలిపారు. ఈ కేసులో ఎస్సీ ఎస్టీ యాక్ట్ రాదని షెడ్యూల్లో ఉందని సిఐ చెప్పారు. ఏడు సంవత్సరముల కంటే ఎక్కువ శిక్ష పడే అవకాశం ఉన్న ఐపిసి కేసుల్లో 306,307 మరియు 326 కేసుల్లో బాధితులు అయితే ముద్దాయిలు ఇతర కులానికి చెందినవారు అయితే ఎస్సీ ఎస్టి యాక్ట్ వేయాలని పొదిలి సిఐ వెంకటేశ్వర్లకు వివరించారన్నారు. అంతట సెప్టెంబర్ నెల 23వ తేదీన జిల్లా ఎస్పీ గ్రీవెన్స్ లో మంగుళూరి రవి భార్య సలోమీ చేత ఫిర్యాదు చేయించామన్నారు. ఎట్టకేలకు నెలరోజుల క్రితం దర్శి డీఎస్పీలక్ష్మీనారాయణ కి ఫిర్యాదు చేస్తే పొదిలి ఎస్సై పోస్టుమార్టం రిపోర్టు తప్పనిసరై తెప్పించారన్నారు. కానీ దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ కూడా ఈ కేసులో ఎస్సీ ఎస్టి యాక్ట్ వేయించలేదన్నారు. లీగల్ ఒపీనియన్ తెప్పించి డిఎస్పి గారు అందుకే తాము రవి కేసులో లీగల్ ఒపీనియన్ కి పబ్లిక్ పాసిక్యూటర్ కు లేఖ రాశామని పొదిలి ఎస్ఐ వేమన దళిత నేతలకు తెలిపారు. పది నెలలు అయినా మాదిగ యువకుని బలవన మరణం కేసులో పోస్టుమార్టం రిపోర్టు తెప్పించడానికి 9 నెలలు ఒపీనియన్ తెప్పించడానికి పది నెలలు పడుతుందా అని దళితనేత నీలం నాగేంద్ర ప్రశ్నించారు. ఈ కేసులో ఎస్సీ ఎస్టీ యాక్ట్ వేయడానికి లీగల్ ఒపీనియన్ అవసరం లేదని అవగాహన ఉంటే చాలు అని సోమవారం నాటికి ఈ కేస్ పై చార్జ్ షీట్ ఫైల్ చేయాలని దళిత నేత నీలం నాగేంద్ర పొదిలి ఎస్ఐ వేమనను డిమాండ్ చేశారు సబ్ ఇన్స్పెక్టర్ ను కలిసి మాట్లాడిన వారిలో మాగులూరి రవి బంధువులతో పాటు గిరిజన నాయకుడు గంటా సుబ్బారావు, మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను రవి, దళిత నాయకుడు మాలపోలు శాంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 6)

నెల్లూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ నాయకులతో కలిసి నగర ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి ఎంతో విలువైన రాజ్యాంగాన్ని అందించారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని తెలిపారు. ఈరోజు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా చైతన్యవంతులయ్యారంటే అది అంబేద్కర్ చూపించిన చొరవేనని పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. వై సి పి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా .. బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాధికారం కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు హంజా హుస్సేని, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, వైసిపి నాయకులు కరీముల్లా, అలీం, పెంచలయ్య, విద్యార్థి విభాగం నాయకులు శేష సాయి, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఒంగోలులోని రావి ఆంజనేయులు రోడ్‌లో గల గుడ్ న్యూస్ అంధుల పాఠశాలలోని విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసి భోజనం వసతి కల్పించారు. మహనీయుని వర్ధంతి సందర్భంగా, అంధుల పాఠశాలలో సేవా కార్యక్రమాలు చేయటం ఎంతో సంతృప్తినిచ్చిందని సుజన్ మాదిగ అన్నారు. శరీరానికే అందత్వం కానీ మనసుకు కాదని, తల్లిదండ్రుల నిరాధారణ గురైన వారందరిని చేరదీసి గుడ్ న్యూస్ స్వచ్ఛందసంస్థ, ఆధ్వర్యంలో అంధుల పాఠశాల నిర్వహించటం సంతోషకరమన్నారు. అంబేద్కర్ సేవాస్ఫూర్తితో గత ఆరు సంవత్సరాల నుండి మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో, వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

చిన్నారులకు అంబేద్కర్ బోధనల గురించి తెలియజేశారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించి వారికి వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్. పి. ఎస్ నాయకులు గద్దె త్యాగరాజు, మంద సుధాకర్, కొలకలూరి. బాలాజీ, తేళ్ల జయ రాజ్, కె.విజయ్ కుమార్, పాటిబండ్ల రాజశేఖర్, బందారు సురేష్, ఏసొబు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గొప్ప వ్యక్తి

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించిన ఎస్పీ ఏఆర్ దామోదర్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, పోలీస్ అధికారులు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన గొప్ప వ్యక్తి అని, సంఘ సంస్కర్త, రాజనీతిజ్ఞుడని కొనియాడారు. ఆయన అణగారిన బలహీన వర్గాల అభ్యుదయం కోసం, కుల నిర్మూలన కోసం ఎంతగానో పాటుపడ్డారని, దళితుల, గిరిజనుల, బహుజనుల సామాజిక హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని, స్త్రీల హక్కులకు కృషి చేసారని, వివక్షను సమాజం నుంచి తరిమికొట్టేందుకు అన్ని వర్గాల వారికి సమన్యాయం చేసేలా రాజ్యాంగాన్ని రూపొందించారని, చట్టం ముందు అందరూ సమానం అనే తిరుగులేని హక్కును ఈ దేశపౌరులందరికీ రాజ్యాంగం ద్వారా ప్రసాదించిన గొప్ప వ్యక్తి అని, ఈ హక్కును పరిరక్షించటంలో పోలీసు శాఖ నిత్యం పని చేస్తుందన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ నెరవేర్చే దిశలో పయనించాలని, ఆయన స్ఫూర్తితో శక్తిమంతమైన దేశ నిర్మాణంలో తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, డిఎస్పీ కె శ్రీనివాసరావు, రామ్మోహనరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, మహిళ పియస్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామిరెడ్డి, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 6)

కనిగిరి వైసీపీ ఇన్చార్జి తద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు కనిగిరి పట్టణంలోని ఒంగోలు బస్టాండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 68వ వర్ధంతిని పురస్కరించుకొని వైసీపీ శ్రేణులు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అంబేద్కర్ వంటి మహనీయుడు ఆశయాల అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్,జడ్పిటిసి కస్తూర్ రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం,మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వై ఎం ప్రసాద్ రెడ్డి,ఎస్సీ సెల్ నాయకులుకటికల వెంకటరత్నం, మాజీ ఏఎంసి చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, వెలిగండ్ల మండల పార్టీ సీనియర్ నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి మాణిక్యాలరావు, వైస్ ఎంపీపీ గాలబోయిన ధనుంజయ, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, హనుమంతునిపాడు మండలం సీనియర్ నాయకులు ఆదినారాయణరెడ్డి, సిఎస్పురం మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, వార్డ్ కౌన్సిలర్లు మురళి, దేవరాజు, పులి శ్రీనివాసరెడ్డి, వెంకటస్వామిరెడ్డి, పార్టీ నాయకులు అడ్వకేట్ మోహన్, డాక్టర్ నాయబ్ రసూల్,ఎంపీటీసీ పాప బత్తిని నాగేశ్వరరావు, సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, సిగా కృష్ణా రావు, మారెళ్ళ సర్పంచ్ వెంకట్రావు చౌదరి, రేగుల బాలయ్య చౌదరి,అలవలపాడు వెంకట్ రావు చౌదరి,శీను,టౌన్ ఎస్సీ సెల్ నాయకులు చింతకుంట్ల కిషోర్,గండూరి మధు,దాసరి ఓంకార్, పలుకూరి భాస్కర్, దర్శి ఫణి కుమార్, మాజీ డైరెక్టర్ షేక్ రెహమాన్,బొట్టు శీను, యెహోషువ,మహిళ నాయకులు నాగమణి, సుస్మిత, షకీలా, తదితరులు పాల్గొన్నారు





## ఘనంగా బీఆర్ అంబేద్కర్ వర్ధంతి

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిసెంబర్ 6)

మండల కేంద్రంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా పెద్దారవీడు సర్పంచ్ దుగ్గెం చెన్నమ్మ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వేశపోగు కరుణాకర్ దుగెంభాస్కర్ వేశపోగు సాల్మన్ రాజు వేశపోగు నాగయ్య దుగ్గెంఅచ్చయ్య. వేశపోగు బెన్ని. వైసీపీ మండల యూత్ అధ్యక్షులు దుగ్గెం దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మణికేశ్వరంలో రెవెన్యూ సదస్సు





(షణ్ముఖ వెలుగు, అద్దంకి, డిశంబర్ 6)

అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలో అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో గ్రామంలోని భూ యజమానుల దగ్గరనుండి వివిధ సమస్యలపై అద్దంకి మండల తహసీల్దార్ శ్రీ చరణ్ అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి భీమయ్య, నియోజకవర్గ ఐ.టీడీపి అధ్యక్షులు కరిముల్లా, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కంపచెట్ల తొలగింపుతో ప్రమాదాల సమస్యకు పరిష్కారం

### ఎమ్మెల్యే కందుల





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిశంబర్ 6)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని చెరువు కట్టపై ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించడానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నాళ్ళనుండో చెరువు కట్టపై కంపచెట్ల వలన నెలకు 10 లేక 15 యాక్సిడెంట్లు జరుగుతున్నాయని కంపచెట్ల తొలగింపుతో ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని త్వరలోనే చెరువు కట్టను ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రినాథ్, మున్సిపల్ మాజీ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున, మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల బాలమురళీ కృష్ణ, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఇది ఒక మంచి వేదిక

### జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఇది ఒక మంచి వేదిక అని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ అన్నారు. శుక్రవారం ఉదయం మద్దిపాడు మండలం, లింగంగుంట గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులోజాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎక్కువ శాతం అర్జీలు రెవెన్యూ సమస్యలపైనే వస్తున్నాయని తెలిపారు. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం, సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. జిల్లాలోని అన్నీ రెవెన్యూ గ్రామాల్లో సదస్సులను నిర్వహిస్తామని చెప్పారు. వీలైనంత వరకు అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యతను ఇస్తున్నామని చెప్పారు. అన్ని శాఖల అధికారులను రెవెన్యూ సదస్సులవద్ద అందుబాటులో ఉంచామని తెలిపారు. వచ్చిన అర్జీలను నిర్ణీత వ్యవధిలోగా పరిష్కరిస్తామని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలుత జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ, డా. బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి వసుంధర, తహసిల్దార్ సుజన్, వివిధ శాఖల మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## వైసీపీ ప్రకాశం జిల్లా బీసీ సెల్ పదవికి గోలి తిరుపతిరావు రాజీనామా

### మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సమక్షంలో జనసేన పార్టీలో చేరిక



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా బీసీ సెల్ పదవికి గోలి తిరుపతి రావు రాజీనామా చేసి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఒంగోలులోని సుజాత నగర్‌లోని ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా తాను వైసిపి పార్టీ దూరంగా ఉంటున్నానని అన్నారు. వైసిపి పార్టీలో బీసీలకు అన్ని విధాలుగా అన్యాయం జరిగిందని, ఆ పార్టీలో సామాజిక న్యాయం ఎక్కడా లేదని ఆరోపించారు.కేవలం ఓటు బ్యాంకింగ్ కోసమే వైసిపి బీసీలను అడ్డుపెట్టుకుందని విమర్శించారు,కూటమి ప్రభుత్వంలో సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. మొదటినుంచి తన ప్రయాణం బాలినేని తోనేనని ఆ ప్రయాణాన్ని చివరి వరకు ఆయన తోనే కొనసాగిస్తానని తెలియజేశారు.త్వరలోనే ప్రకాశం జిల్లా నుంచి జనసేన పార్టీలోకి భారీ వలసలు వుంటాయని అన్నారు.రానున్న రోజుల్లో జనసేన పార్టీ ఆశయ సాధనకు,పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు గొర్రెపాటి శ్రీనివాసరావు,కార్పొరేటర్ మలగా రమేష్,ఈశ్వర్ ,ప్రచార కమిటీ కోఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర యాదవ్, దొంతుల కిషోర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, తిరుపతి, డిశంబర్ 6)

తిరుమలలో శుక్రవారం ఉదయం శ్రీ వెంకటేశ్వరస్వామిని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దర్శించుకున్నారు.సంప్రదాయం ప్రకారం టీటీడీ అధికారులు సత్కరించారు. వేదపండితులు ఆశీర్వచనం పలికారు. శ్రీ వారి ఆశీస్సులతో తెలుగు ప్రజలందరికీ మంచి జరగాలని, ఏపీ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడాలని సోమిరెడ్డి ఆకాంక్షించారు.

## భూ సమస్యలను పరిష్కరించండి

### రెవిన్యూ శాఖను ఆదేశించిన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, డిశంబర్ 6)

మండలంలోని హాజీపురం గ్రామంలో రెవిన్యూ సదస్సులో పాల్గొన్న కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నరసింహ రెడ్డి గ్రామంలోని సమస్యలను శాసనసభ్యులు దృష్టికి తీసుకొచ్చిన గ్రామస్తులు వెంటనే గ్రామములోని అర్జీదారుల భూ సమస్యల ను పరిష్కరించాలని రెవిన్యూ శాఖను ఆదేశించారు రైతుల భూ సమస్యలు పునరావృత్తం కాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈరోజు నిర్వహించిన గ్రామసభలో మొత్తం వచ్చిన అర్జీలు 21. చుక్కల భూమి విషయంపై 6,అసైన్మెంట్ ఆక్రమణల గురించి 2, అసైన్మెంట్ పట్టాల రద్దు కొరకు 1, పౌర సరఫరాల శాఖకు సంబంధించి 1,ఇంటి పట్టా కొరకు 1, వ్యవసాయ భూమి కొరకు 5, దేవాదాయ శాఖ వారి అర్జీ 1, సర్వే కొరకు 1, ఆన్లైన్ కొరకు 3 స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి జి.కేశవర్ధన్ రెడ్డి, తాసిల్దారు బి.దిలీప్ కుమార్, తాసిల్దార్ కే కిషోర్ కుమార్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సాని కొమ్ము తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి,సర్పంచ్ ఎర్రం రెడ్డి రామసుబ్బులు తెలుగుదేశం నాయకులు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగన్ నియంత పాలనకు ప్రజలు సరైన గుణపారం





- నెల్లూరులో మంత్రి నారాయణ
- కార్పొరేషన్‌ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది
- ఎటు చూసినా అవినీతే జరిగింది
- రాష్ట్రాన్ని గాడిలో పెట్టె బాధ్యతను ప్రజలు చంద్రబాబుకి ఇచ్చారు
- రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు చిత్తశుద్ధితో పని చేస్తున్నారు
- నెల్లూరును స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అవసరం
- పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించండి
- ఇప్పటికే ఆరున్నర కోట్ల బకాయిలను ప్రజలు చెల్లించారు
- వారు చెల్లించే ప్రతి రూపాయి
- అభివృద్ధి కోసం వినియోగిస్తాం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 6)

అధికార మదంతో విర్రవీగిన జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు సరైన గుణపారం చెప్పారని మంత్రి పొంగూరు నారాయణ విమర్శించారు.. అధికారం చేతిలో ఉందని అన్ని శాఖలను నిర్వీర్యం చేశారని, వాటిని గాడిలో పెట్టే బాధ్యతను సీఎం చంద్రబాబు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.. బకాయిలు, కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిల్డింగ్ అనుమతులకు అవసరమైన అన్ని పత్రాలు సమర్పిస్తే కేవలం 24 గంటల్లో పర్మిషన్ ఇచ్చే నూతన విధానాన్ని తీసుకువస్తున్నామన్నారు..వివిధ లే అవుట్ లలో పార్కుల కోసం కేటాయించిన భూమిని ఖచ్చితంగా పార్కుల కోసమే వినియోగించాలన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ ను ప్రతివారం సమీక్షిస్తున్నామని, నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. నగరంలోని పార్కులను సెంట్రల్ లైటింగ్ సిస్టం ను అభివృద్ధి చేస్తామన్నారు. అయితే ప్రజలు కూడా వివిధ రకాల రెవిన్యూ బకాయిలను చెల్లించాలన్నారు. ఇప్పటికే నాలుగు నెలల కాలంలో ఆరున్నర కోట్ల రెవిన్యూ బకాయిలు ప్రజలు చెల్లించారని, వారిని ఆదర్శంగా తీసుకొని మిగతావారు కూడా పెండింగ్లో ఉన్న 120 కోట్ల బకాయిలను చెల్లించాలన్నారు. ప్రజలు చెల్లించిన సొమ్మును తిరిగి ప్రజావసరాలకే వినియోగించాలన్నారు. అప్పుడే నగర అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. నెల్లూరు నగరంలో పుట్టి దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన నెల్లూరు వాసులు నగరంలోని అభివృద్ధి చేసిన పార్కులను దత్తత తీసుకుని నిర్వహణ చేపట్టాలని పిలుపునిచ్చారు. నగరంలోని పశువుల సమస్యను పరిష్కరించడానికి ప్రత్యేక వాహనం కేటాయిస్తున్నామన్నారు. అలాగే వీధి కుక్కల పునరుత్పత్తికి అవకాశం లేకుండా వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాడు -నేడు పనులనూ వదిలి పెట్టని తోడేరు రెడ్డి

### చిన్నబిడ్డలు చదువుకునే స్కూళ్ల పనుల్లోనూ దోపిడీ

### తూతూ మంత్రంగా పనులు చేసి బిల్లులు చేసుకున్న ఘటనపై విచారణ జరిపిస్తా

### మనుబోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రాంగణంలో నాడు-నేడు పనులను పరిశీలన సందర్భంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 6)

నాడు -నేడు పథకంలో రూ.73 లక్షలతో పనులు చేసినట్లు ఆనాటి మంత్రి కాకాణి శిలాఫలకం వేసుకున్నాడు .ఇప్పుడు ఏ గదిలోకి వెళ్లినా పైకి చూస్తే శ్లాబు కమ్ములు బయటకు కనిపిస్తున్నాయి. పెచ్చులూడి పడుతున్నాయి.తూతూ మంత్రంగా పనులు చేసి బిల్లులు చేసుకున్నారు...కనీసం ప్లాస్టరింగ్ చేయకుండా అతుకులు వేశారు .బాలికల ఉన్నత పాఠశాలలో 260 మంది విద్యార్థినులుంటే మూడు మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయి.నాబార్డు ఫండ్ తో చేపట్టిన పనులు పూర్తి చేయకుండా మరుగుదొడ్ల నిర్మాణాలను పెండింగ్ పెట్టారు.రూ.30 వేలు ఖర్చు పెడితే మరిన్ని మరుగుదొడ్లు అందుబాటులోకి వస్తాయని ఉపాధ్యాయులు తెలిపారు..ఆ నిధులు నేనే ఇచ్చి పనులు పూర్తి చేయిస్తాను .నాడు నేడు పనుల్లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపిస్తా. చిన్న పిల్లలు చదువునే స్కూళ్ల విషయంలోనూ దోపిడీకి పాల్పడటం దుర్మార్గమనిసర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.







## బి చెర్లోపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిశంబర్ 6)

రెవెన్యూ గ్రామ సభల సదస్సులోనే సమస్యలు పరిష్కరించుకోవచ్చని తాసిల్దార్ శైలేంద్ర కుమార్ అన్నారు. పెద్దారవీడు మండలంలోని బి చెర్లోపల్లి గ్రామంలో సర్పంచి ఆకుమల్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవిన్నో సదసుల స్పెషల్ అధికారి కె వి ఎస్ ఉపేంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈ గ్రామ సభలో పలు సమస్యలపై 16 అర్జీలు వచ్చినట్లు తాసిల్దార్ శైలేంద్ర కుమార్ తెలిపారు. స్పెషల్ అధికారి ఉపేంద్ర మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే స్వీకరించాలని వారు తెలిపారు. రెవిన్యూలో పాస్ పుస్తకాలకు 1బీ అడంగల్ మార్పులు చేర్పులకు పొలం సర్వేలు దీంతోపాటు నూతన రేషన్ కార్డులకు. రెవిన్యూలో ఏమైనా సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో అర్జీలు పెట్టుకోవాలన్నారు. తక్షణమే పరిష్కరించే మార్గం అన్నారు. అరవింద సదస్సులను ప్రజలు కూడా సద్వినియోగం చేసుకోవాలని మారుకోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాన్ సుందరం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపి, వీఆర్వో రవితేజ, మండల సర్వేయర్ గోపాల్ రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఎఆర్ విభాగంలో ఆర్ఐగా కె శ్రీనివాసరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)

సాధారణ బదిలీలో భాగంగా కర్నూల్ ఎఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు ప్రకాశం జిల్లా కు బదిలీ అయినారు. ఈ సందర్భంగా ఎఆర్ డిఎస్పీ ఎఆర్ విభాగంలో రిపోర్ట్ చేస్తుకున్న తదుపరి శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో ప్రకాశం జిల్లా ఎఆర్ విభాగంలో ఆర్ఐగా విధులు నిర్వహించారు.




## ఎంఆర్‌పీఎస్ నగర కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని ఒంగోలు పట్టణం నందు ఎంఆర్‌పీఎస్ నగర కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షుడు గుంటూరి ప్రభుదాస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవనం నందు రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహనీయులు అంబేద్కర్ అని కొనియాడారు, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు, అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎమ్మార్పీఎస్ నిరంతరం పనిచేస్తుందని తెలియజేశారు, ఈ సందర్భంగా పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ రక్తదాన కార్యక్రమంలో రిమ్స్ హాస్పటల్ సూపరిండెంట్, రిమ్స్ వైద్యశాల సిబ్బంది పాల్గొని యువత నుంచి రక్తదానం సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఒంగోలు నియోజకవర్గ ఇన్చార్జ్ తిరువీధి బాబు మాదిగతోపాటు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







## తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని విజయవంతం చేయండి




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 6)**

పాఠశాల విద్యా వ్యవస్థకే అతిపెద్ద చదువుల పండగగా మన రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 7 వ తేది శనివారం నిర్వహించనున్న "తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశానికి" విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ తప్పకుండా హాజరై మన పిల్లల భవిష్యత్ కు వేసే ప్రణాళికలలో భాగస్వామ్యం కావాలని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మండ్రు ప్రవీణ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు కోరారు. పిల్లల అవసరాలు వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బాలల బంగారు భవిష్యత్తుకు సూచనలు ఇచ్చే మంచి అవకాశం వచ్చిందని తెలిపారు.బాలల స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పుటానికి పాఠశాలను బలోపేతం చేయుటకు, బాలల వికాసానికి తల్లిదండ్రుల యొక్క ఆలోచనను పంచుకునే మంచి అవకాశం వచ్చిందని దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తల్లిదండ్రులకు ఎన్ని పనులు ఉన్న మన పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు ఒక్కరోజు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశానికి తప్పకుండా పాల్గొని పాఠశాల ఉపాధ్యాయులతో మమేకమై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో భారత రత్న డాక్టర్ అంబేద్కర్ కు ఘన నివాళి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిశంబర్ 6)**

స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల లో ఎన్ఎస్ఎస్‌యూనిట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, డీన్ అకాడమిక్ డాక్టర్ మస్తానయ్య డాక్టర్ బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మాజీ మంత్రి కళాశాల సాంకేతిక సలహాదారు డాక్టర్ డాక్టర్ అదిమూలపు సురేష్ గారు తమ సందేశం లో ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు, రాజ నీతజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి, అంటరానితనం, వివక్షల పై అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అని నివాళలర్పించారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, ఎన్ఎస్ఎస్‌పీవోసురేష్ కుమార్, వేంకటేశ్వర్లు వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితోపాటు ఎన్ఎస్ఎస్‌వాలెంటీర్లు , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బూటకపు ఎన్‌కౌంటర్‌లపై న్యాయ విచారణ జరిపించాలి

### మీడియా సమావేశంలో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు ఆదివాసి సంఘాల డిమాండ్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)**




బూటకపు ఎన్ కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలని వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఒంగోలు సిపిఐ కార్యాలయంలో సదస్సు నిర్వహించారు.ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక కన్వీనర్ చావలి సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం చల్పాక అటవీ ప్రాంతంలో జరిగిన బూటకపు ఎన్కౌంటర్ పై న్యాయ విచారణ జరిపించాలని,ఎన్ కౌంటర్ లో పాల్గొన్న పోలీసులపై హత్యా నేరం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కొద్ది కాలంలోనే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ బూటకపు ఎన్ కౌంటర్లకు తెరలేపాదన్నారు. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం జనవరి ఒకటో తేదీ న ప్రారంభించిన కగార్ యుద్ధం వలన ఆదివాసీలు జీవించే హక్కు ప్రశ్నార్థకమయ్యిందన్నారు.మావోయిస్టు ఉద్యమం నిర్మూలన పేరుతో దండకారణ్య ప్రాంతాలలో వందలాది సైనిక క్యాంపులను ఏర్పాటు చేసి అడవులను జల్లెడ పడుతూ ఆదివాసిల జాతి హననానికి పాల్పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో చర్చలు జరిపి శాంతిని నెలకొల్పాలని బూటకపు ఎన్ కౌంటర్లను ఆపేయాలని డిమాండ్ చేశారు.ఆదివాసి హక్కుల పోరాట సంఘీభా వేదిక జిల్లా కన్వీనర్ ఏ వీరాంజనేయులు మాట్లాడుతూ అడవిలోని ఖనిజ సంపదను కార్పొరేటర్లకు దోచి పెట్టేందుకు బిజెపి, కాంగ్రెస్ పార్టీల విధానాలు ఒకటే అన్నారు ఈ దేశంలోని అడవులను అడవుల్లోని ఖనిజ సంపదను కాపాడుతున్న ఆదివాసీలను మావోయిస్టుల పేరుతో బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తున్నారని,ఆదివాసీలపై జరుగుతున్న కగార్ యుద్ధాన్ని ఆపే విధంగా ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం దేశ రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ , సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఊటుకూరు వెంకటేశ్వర్లు, దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం రాష్ట్ర కార్యదర్శి కే వెంకటేష్, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభా వేదిక జిల్లా కన్వీనర్ గుమ్మల నరసింహరావు, విరసం జిల్లా కన్వీనర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హరిహర క్షేత్రంలో నేడు శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)**

రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు అద్వర్యంలో చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శనివారం రాత్రికి హరిహర సుత అయ్యప్పస్వామి వారి నగరోత్సవం మహా పడి భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ హరిహర క్షేత్రం ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. 07. 12. 2024 శనివారం ఉదయం 9 గంటలకు శ్రీ అయ్యప్పస్వామి వారికి గంగ పూజ,గణపతి పూజ,మండపారాధన తదుపరి ఋత్వికుల వేద మంత్రాలతో మాజీమంత్రి శిద్దా రాఘవరావు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్పస్వామి వారికి పంచామృత,సుగంధ ద్రవ్యాల అభిషేకాలు, అర్చనలు మంగళ నీరాజనాలు, ఆశీర్వాదాలు,ప్రసాద వినియోగం అనంతరం సర్వ దీక్షా స్వాములకు భిక్ష ఏర్పాటు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ హరిహర క్షేత్రం ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.

**అయ్యప్పస్వామి నగరోత్సవం**

ప్రతి ఏటా అత్యంత వైభవంగా సర్వ దీక్ష స్వాములు, చిన్నారుల, మహిళల, జ్యోతులతో నిర్వహించే శ్రీ అయ్యప్ప స్వామి నగరోత్సవం శనివారం రాత్రి 7 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రతినిధులు భక్తులకు తెలియచేసారు.శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రం నుండి ప్రారంభం అయ్యి చీమకుర్తి ప్రధాన రహదారి కుండా మాజీమంత్రి శిద్దా రాఘవరావు నివాసం వరకు సాగుతుంది అని నిర్వాహకులు తెలిపారు.నగరోత్సవంలో భజన బృందాల భక్తి పాటలు, మహిళా భక్తుల కోలాటాలు, బాజా బజంత్రీలు,డప్పు విన్యాసాలు,కళాకారుల వేష ధారణలు ,సర్వ దీక్ష స్వాముల అయ్యప్పస్వామి భక్తి పాటలు, విద్యుత్ దీపాలతో శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం భక్తిశ్రద్ధలతో, కన్నుల పండువలా నిర్వహిస్తూన్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం నగరోత్సవంలో పాల్గొన్న భక్తులు, చిన్నారులకు శిద్దా రాఘవరావు దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలసి ప్రసాదాల పంపిణీ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

**మహా పడి భజన,స్వాములకు భిక్ష**

శనివారం నగరోత్సవం అనంతరం రాత్రి 9 గంటలకు సర్వ దీక్షా స్వాములు, అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, గురుస్వామి ఆధ్వర్యంలో మాజీమంత్రి శిద్దా రాఘవరావు కుటుంబ సభ్యులచే శ్రీ అయ్యప్పస్వామి మహా పడి పూజ కార్యక్రమం నిర్వహిస్తునట్లు శ్రీ హరిహర క్షేత్రం ప్రతినిధుల తెలిపారు. శిద్దా వెంకటేశ్వర్లు, శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్,శ్రీ అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో సర్వ దీక్షా స్వాములకు అల్పాహారం,తీర్థప్రసాదాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలియచేసారు.

**సర్వ దీక్షా స్వాములకు,భక్తులకు ఆహ్వానం**

శనివారం చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో జరిగే శ్రీ అయ్యప్పస్వామి అభిషేకాలు, నగరోత్సవం, మహా పది పూజ కార్యక్రమంలో సర్వ దీక్షా స్వాములు,భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామి వారి పూజా కార్యక్రమాలలో పాల్గొని అయ్యప్పస్వామి తీర్థప్రసాదాలు స్వీకరించి, దేవ దేవుని ఆశీస్సులతో, స్వామి వారి కరుణా కటాక్షాలకు పాత్రులు కాగలరని కోరుకుంటున్నట్లు శ్రీ హరిహర క్షేత్రం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను అనుసరించి ముందుకు నడవాలి

### బిజెపి, జనసేన నాయకులు

**(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 6)**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పామూరు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల నందు ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. బిజెపి మరియు జనసేన నాయకులు. ఈ సందర్భంగా దేశానికి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, జనసేన నాయకులు యలమందుల రహిముల్లా, ఏడుకొండలు, రామిశెట్టి సునీల్, జనసేన నాయకులు పాల్గొన్నారు.



# చెన్నమ్మ హత్య కేసులో రూ.4,12,500 రిలీఫ్ ఆర్డర్ కుమారుడు చెన్నకేశవులకు అందజేత

### దళిత నేత నీలం సమక్షంలో అందజేసిన ఎర్రగొండపాలెం తహసీల్దార్

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, డిశంబర్ 6)**



10నెలల క్రితం ఎర్రగొండపాలెం లో జరిగిన దళిత మహిళ తూమాటి చెన్నమ్మ హత్య కేసులో దళిత నేత నీలం నాగేంద్ర కృషితో మంజూరు అయిన ఎస్సీ ఎస్టీ రిలీఫ్ రూ.4,12,500 ఆర్డర్ కాపీని ఎర్రగొండపాలెం తాహసిల్దార్ కిషోర్ బాబు శుక్రవారం తన కార్యాలయంలో మృతురాలి కుమారుడు చెన్నకేశవులకు దళిత నేత నీలం సమక్షంలో అందజేశారు ఫిబ్రవరి 7వ తేదీన ఎర్రగొండపాలెం లోని అంబేద్కర్ నగర్ టు చెందిన తుమాటి చెన్నమ్మను దారుణంగా హత్య చేసి చిల్ల చెట్లలో వేశారు అప్పటి సీఐ,ఎస్ఐ మార్కాపురం డీఎస్పీ లు హుటాహుటిన వచ్చి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బంధువులను శవం వద్దకు రానీయకుండా పోలీసులు హడావుడి చేశారన్నారు. పెన్షన్ డబ్బులు కోసం మహిళను హత్య చేశారని పోలీసులు మీడియాకు వెల్లడించాడన్నారు ఈ ఘటన క్రైమ్ నెంబర్ 33/24 సాధారణ కేసుగా నమోదయిందన్నారు. నిందితుడు ఛత్తీస్గఢ్ కు చెందిన వాడుగా గుర్తించారన్నారు పోలీసులు హడావుడి వలన తమకు చేస్తున్నారే కానీ తమకు న్యాయం జరగదని భావించిన బాధితులు ఒంగోలులో ఉన్న దళిత నేత నీలం ఆశ్రయించారన్నారు అంతట దళిత నేత నీలం హుటాహుటిన ఎర్రగొండపాలెం వచ్చారన్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతురాలి బంధువులందరినీ విచారించారు. చనిపోయిన ఒంటిపై చీర కూడా లేదు అని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు ఈ కేసులో జరిగింది అనుమానించిన నీలం నాగేంద్ర ఎర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ కృష్ణారెడ్డి చెన్నమ్మ పోస్టుమార్టం రిపోర్ట్ గురించి అడిగి తెలుసుకున్నారు అంతట ఈ కేసులో ఐపిసి 376 అత్యాచారం సెక్షన్ ని జత చేయాలని సిఐ రామానాయక్ కు ఫిర్యాదు చేశారు మెడికల్ రిపోర్ట్ వచ్చిన అనంతరం ఈ కేసులో 376 సెక్షన్ కూడా చేర్చారు .ఈ కేసులు ముద్దాయి చత్తీస్ఘడ్‌కు చెందిదిన బి.సి లోఫర్ కులస్తుడు అయినందున ఈ కేసును ఏసీ ఎస్టీగా మార్చాలని అప్పటి ప్రకాశం జిల్లా ఎస్పీని కలిసి నీలం నాగేంద్ర ఫిర్యాదు చేశారు. ఎర్రగొండపాలెం సి.ఐ రామా నాయక్ ఎలక్షన్ వంకతో కాలయాపన చేశారు. ఎస్సీ ఎస్టీ ఆక్ట్ వేయకుండానే అప్పటి సీఐ రామానాయక్ చార్జ్ షీట్ కూడా రెడీ చేశారు మరలా అప్పటి మార్కాపురం డి.ఎస్.పి బాల బాలసుందర్రావు కలసి సీఐ రామ నాయక్ వైఖరిపై ఫిర్యాదు చేశారు. ఎస్సీ కులానికి చెందిన మహిళను హత్య చేస్తే హత్య 7 సంవత్సరముల కంటే ఎక్కువ శిక్ష పడే అవకాశం ఉన్న కేసుల్లో ఎస్సీ ఎస్టీ యాక్ట్ 3(2)వీ వేయాలని రూల్ ఉన్న యాక్ట్ కాపీని మార్కాపురం డిఎస్పి కి చూపించారు. అప్పటికి కూడా సీఐ రామనాయక్ ఆ కామాంధుడి క్యాస్ట్ సర్టిఫికెట్ తెప్పించలేదు. మరల హతురాలి బంధువులతో కలిసి ఎర్రగొండపాలెం వచ్చిన మార్కాపురం డి.ఎస్.పి బాలసుందరావును ఎర్రగొండపాలెం పోలీస్ స్టేషన్లో కలిసి కామాంధుడి, అత్యాచార హంతకుడి క్యాస్ట్ సర్టిఫికెట్ తెప్పించి కోర్టులో షార్ట్ షీట్ వేయకపోతే నేషనల్ ఎస్సీ కమిషన్ కు హైకోర్టుకు ఫిర్యాదు చేస్తామని దళిత నేత నీలం నాగేంద్రం అన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కు చెన్నమ్మ హత్య కేసులో రిలీఫ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎట్టకేలకు పోలీసు ఛార్జ్ షీట్ పెండింగ్లో ఉండగానే దళిత నేత నీలం విజ్ఞప్తి మేరకు ప్రాథమిక దశలో రూ.4,12,500 రూపాయలు కలెక్టర్ తమీమ్ అన్సారియా మంజూరు చేశారు జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన చెన్నమ్మ హత్య కేసులో రిలీఫ్ ఆర్డర్ ను ఎర్రగొండపాలెం తహసిల్దార్ హతురాలి కుమారుడు చెన్నకేశులకు తన కార్యాలయంలో శుక్రవారం రాత్రి అందజేశారు ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మాలపోలు శాంతకుమార్, గిరిజన నాయకుడు గంట సుబ్బారావు, కాకుమను రవి, ఎర్ర మోతు నారాయణ, తదితరులు ఉన్నారు.

## ముప్పాళ్ళపాడులో అంబేద్కర్ వర్ధంతి



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, డిశంబర్ 6)**

హనుమంతునిపాడు మండల పరిధిలోని ముప్పాళ్ల పాడు మాలపల్లి లో భారత రాజ్యాంగ నిర్మాత సింబల్ ఆఫ్ నాలెడ్జ్ పేద ప్రజల ఆశాజ్యోతి మహిళా పక్షపాతి డాక్టర్ భీమారావు అంబేద్కర్ గారి వర్ధంతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొటికల బాలబాదుర్ల పాల్గొని,మాట్లాడుతూ మన దేశానికి రాజ్యాంగాన్ని రచించడం కోసం అహర్నిశలు శ్రమించి బహుత్తరమైన రాజ్యాంగాన్ని మనకు అందించారు.అయితే మన రాజ్యాంగాన్ని మనమే కాపాడుకోవాల్సిన అవసరం వచ్చింది ఎస్సీ ,ఎస్టీ బీసీ మైనార్టీ లందరూ ఏకమై రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెరు మాల బాల చెన్నయ్య దమ్ము చెన్నకేశయ్య కొటికల చెన్న కృష్ణయ్య కొటికల బాల వెంకటేశ్వర్లు కొటికల వెలుగొండయ్య కొటికల చిన్నబాదుర్ల పెరుమాళ్ళ బాలచంద్ర పెరుమాళ్ళ విజయ్ కిరణ్ కొటికల లింగయ్య దమ్ము నాగరాజు దమ్ము చెన్నయ్య దమ్ము బాలయ్య దమ్ము బాలచంద్రుడు దారామాల కొండయ్య కొటికల రవి బడుగు పేరమ్మ కొటికల శాంతమ్మ తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి

### నివాళులర్పించిన ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, డిశంబర్ 6)**

సూళ్లూరుపేట ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు,ఈ సందర్భముగా బస్టాండ్ సెంటర్లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతులు మీదుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈసందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ విదేశాలు తిరిగి అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని వ్రాసి అగ్రవర్గాలతో సమానముగా వెనకబడిన వారు ఎదగడానికి రిజర్వేషన్లు కల్పించారని అన్నారు, ఈ కార్యక్రమం లో బీజేపీ కన్వీనర్ తాడిపత్తి ఆదినారాయణ రెడ్డి, జనసేన ఇంచార్జి ఉయ్యాలా ప్రవీణ్, టీడీపీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి,పట్టణ కార్యదర్శి ఏజి కిషోర్, ఎస్సి సెల్ అధ్యక్షులు కుదిరి పెంచలయ్య,బుజ్జి, అలవల శ్రీనివాసులు అలాగే ఎమ్మెల్యే భర్త పార్థసారథి, దంతాల రవి , కొమరంజేరి శ్రీధర్, బెజవాడ విజయమ్మ , ఆవుల దాస్ తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, డిశంబర్ 6)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు.భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సులను సూళ్లూరుపేట నియోజకవర్గ 6 మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు.శుక్రవారం తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని మన్నారుపోల్లూరు గ్రామ సచివాలయంలో వత్రపాలెం,పడమటి కండ్రిగ గ్రామాలకు సంబందించి రెవెన్యూ సదస్సులను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ,రెవిన్యూ డివిజనల్ అధికారి కిరణ్మయి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ లోని సమస్యలను ప్రజలకు మేలు చేసేలా పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే విజయశ్రీ సూచించారు. సూళ్లూరుపేట నరసింహారావు మాట్లాడుతూ సూళ్లూరుపేట మండలంలో రెవెన్యూ పరంగా ఏ సమస్య ఉన్న రెవెన్యూ సదస్సులో పరిష్కరించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 43 అర్జీలు వచ్చాయని తెలిపారు. పై కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ చిన్నెయ్య, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జరుగుమల్లి నూతన ఎస్ఐగా మహేంద్ర

**(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, డిశంబర్ 6)**




జరుగుమల్లి నూతన ఎస్ఐ గా బి మహేంద్ర బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేంద్ర మాట్లాడుతూ మండల పరిధిలోని శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అసాంఘిక కార్యకలాపాలకు పేకాట కోడి పందాలు అక్రమ మద్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు మండల పరిధిలోని శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారం విషయంలో రాజకీయాలొద్దు





**గత ఐదేళ్లలో అన్యాయానికి గురైన ప్రతి రైతుకు న్యాయం జరగాలి**

**అక్రమాలను నిగ్గు తేల్చాల్సిన బాధ్యత కూడా అధికారులపై ఉంది**

**మనుబోలులో రెవెన్యూ సదస్సుల ప్రారంభం సందర్భంగా**

**సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 6)

వైసీపీ ప్రభుత్వంలో రీసర్వే పేరుతో భారీగా తప్పిదాలు జరిగాయి. రైతులు కోరకుండానే వందల కోట్లతో సర్వే చేపట్టి భూముల విస్తీర్ణాలను మార్చేశారు..పట్టాదారుల పేర్లనూ గందరగోళం చేశారు. ఆ సమస్యల పరిష్కారానికి గత నెల 14వ తేదీ వరకు ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. ఫ్రీహోల్డ్, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతోనూ వైసీపీ ప్రభుత్వంలో అనేక అక్రమాలకు పాల్పడ్డారు. పేదలను మోసం చేసి భూములను హస్తగతం చేసుకున్నారు. కొమ్మలపూడిలో పేదలకు సంబంధించి రికార్డులను మార్చేసి ఆక్రమించుకున్నారు. తోడేరు పొరుగునే పెద్దరెడ్డి బంధువుల పెత్తనంలో ఉండిన మరుపూరులో ప్రభుత్వ భూములను కోటీశ్వరుల పేర్లతో ఎక్కించారు, ఇన్‌కంట్యాక్స్ కట్టే వారికి 60 ఎకరాల ప్రభుత్వ భూములను అప్పగించారు. సూరాయపాలెంలో మేత పోరంబోకు భూములనూ వదలలేదు. రాళ్లు రప్పలనూ సైతం వదలకుండా పేర్లు, ఫొటోలు వేసుకున్నారు. వాటిని చెరిపేసే పనులను చేపట్టాం. తాతముత్తాలు వారసత్వంగా మనకు ఇచ్చిన పొలాల పాసు పుస్తకాలపైనా జగనన్న ఫొటోలు వేసుకున్నాడు. ఇప్పుడు వాటిని కూడా తొలగించే ప్రక్రియ మొదలైంది. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఘోరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును సీఎం చంద్రబాబు నాయుడు ఒక్క కలం పోటుతో రద్దు చేశారు. వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో ప్రతి గ్రామంలో రెవెన్యూ పరమైన సమస్యలు పేరుకుపోయాయి. అందుకే ఇప్పుడు మా ప్రభుత్వం మీ భూమి - మీ హక్కు పేరుతో మరో విడత రెవెన్యూ సదస్సులు చేపట్టింది. అధికారులు ప్రతి ఊరికి వచ్చి సమస్యల పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. ప్రతి సమస్యను ఆన్ లైన్‌లో నమోదు చేసి సకాలంలో పరిష్కరించబోతున్నారు. మనుబోలు మండలానికి సంబంధించి రీసర్వే గ్రామ సభల్లో అధికారుల దృష్టికి 487 సమస్యలు రాగా, ఇప్పటికే 396 పరిష్కరించారు .వైసీపీ ప్రభుత్వంలో పెద్దరెడ్డి చెప్పిందే చట్టం..ఆయన లెప్ట్, రైటులు చెప్పిందే న్యాయం..దుర్మార్గంగా వ్యవహరించారు. వారు చెప్పినట్టు విని అడ్డగోలుగా రికార్డులు మార్చిన అధికారులు సస్పెన్షన్ వేటుకు గురై ఫలితం అనుభవిస్తున్నారు. తోడేరు రెడ్డేమో ప్యాలెస్ లు కట్టుకుని విలాసవంతంగా ఉంటే ఆయన మాట విన్న అధికారులు మాత్రం సస్పెన్షన్‌



లో ఉన్నారు. ఇప్పుడు టీడీపీ కూటమి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం వచ్చింది...ప్రజాస్వామ్యం బతికింది..దుర్మార్గాలకు తెరపడింది. అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలను విని పరిష్కరిస్తున్నారు..సమస్యల పరిష్కారంలో ఎక్కడా రాజకీయం వద్దు..అన్యాయానికి గురైన ప్రతి రైతుకు రాజకీయాలకు అతీతంగా న్యాయం జరగాలి. గత ఐదేళ్లలో జరిగిన అక్రమాలను నిగ్గుతేల్చి బాధితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత కూడా అధికారులపై ఉంది.

## ప్రతి శుక్రవారము ఓపెన్ ఫారమ్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశముల మేరకు పట్టణ ప్రణాళికా సంచాలకులు వారి సూచనలు అనుసరించి ఒంగోలు నగరపాలక సంస్థ నుండి ప్రతి శుక్రవారము ఓపెన్ ఫారమ్ జరుగుతుందన్నారు. అందులో భాగంగా పట్టణప్రణాళికా విభాగము నందు టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫారమ్, 6.12.2024న ఎ.పి.డి.పి.యమ్.యస్ షార్ట్ఫిల, టౌన్ ప్లానింగ్ యాక్టివిటీస్ పై ఓపెన్ ఫారమ్ నిర్వహించడమైనది. సదరు కార్యక్రమములో నగర పాలకకమీషనర్ కె. వెంకటేశ్వరరావు ఒంగోలు నగరపాలక సంస్థ , అసిస్టెంట్ సిటీ ప్లానర్ , టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ,టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్స్ వారు పాల్గొని నగరం అభివృద్ధి చెందుతున్నందున ప్రధాన వీధులలో ఉన్నబిల్డింగ్లను ఎటువంటి డీవియేషన్ లేకుండా నిర్మాణములు చేయరాదని, షార్ట్ఫిల్స్ లేకుండా చూసుకోవాలని,నగరపాలక సంస్థలో అనుమతి పొంది రోడ్ వైడనింగ్ ఇచ్చిన ప్రదేశముల యందు ఎట్టి పరిస్తుతులలో రోడ్డునుఆక్రమించి నిర్మాణము చేయరాదు. అట్లు నిర్మించిన భవనములను వెంటనే తొలగించవేయబడును అని తెలిపారు. ప్రస్తుతం మాస్టర్ తుది దశలో వున్నందున తగు సలహాలు కూడా ఇవ్వాలని, నగర ప్రయోజానాల మేరకు లేఔట్‌ప్లాను, సర్వే రిపోర్టు, గ్రౌండ్ రిపోర్టు చూసుకొని ప్లానులు తయారు చేయాలని, నగరపాలక సంస్థకు ఆధాయంచేకూర్చి నగర అభివృద్ధికి తోడ్పడాలని లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్కు ఆదేశాలు జారీ చేసియున్నారు. ప్లాను మంజూరువిషయములో బిల్డింగ్ నిబందనలకు విరుద్ధముగా వ్యవహరించినయడల సంబంధిత లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ పైతగు చర్యలు నిమిత్తం వారిని బ్లాక్ లిస్ట్లో పెట్టగలమని తెలిపారు.

# జిల్లా పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాం

**జిల్లా కలెక్టర్ ఆనంద్**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 6)



శుక్రవారం మధ్యాహ్నం కలెక్టర్ ఛాంబర్ లో పర్యాటక రంగ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో కలెక్టర్ ఆనంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక, దేవాదాయ, అటవీశాఖ పరిధిలోని దర్శనీయ ప్రదేశాల పూర్తి సమాచారాన్ని ఆన్లైన్లో వికీపీడియాలో అప్లోడ్ చేయాలని సూచించారు. నెల్లూరు జిల్లాలో టూరిజం అడ్వెంచర్ స్పోర్ట్స్, రోప్ వే ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. మన జిల్లాలో ప్రాముఖ్యమైన , బారాషహీద్ దర్గా, సైన్స్ మ్యూజియం, చిల్డ్రన్స్ పార్క్, నగరవనం వంటి చారిత్రాత్మక, పర్యాటక ప్రదేశాలను విద్యార్థులందరూ సందర్శించేందుకు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ ప్రదేశాల్లో ఏవైనా పనులు పెండింగ్లో ఉంటే వెంటనే పూర్తి చేయాలని సూచించారు. భవిష్యత్ తరాలకు పర్యాటక రంగం గొప్పతనం తెలిసేలా జిల్లాలోని చారిత్రాత్మక, ఆధ్యాత్మిక ప్రదేశాల ప్రాధాన్యత తెలిసేలా డాక్యుమెంట్లను తయారుచేసి సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ చెప్పారు. సోమశిల ఫారెస్ట్ భూములలో టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఉదయగిరి దుర్గం వద్ద రోడ్ల అభివృద్ధికి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా అవసరమైన అనుమతులు మంజూరు చేస్తామని కలెక్టర్ చెప్పారు. ఆర్కియాలజీ శాఖ పరిధిలో జిల్లాలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపాలని సూచించారు. పెంచలకోన, బారాషహీద్ దర్గా, పల్లిపాడు ప్రాంతాల అభివృద్ధికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ లు తయారు చేయాలని ఆదేశించారు. నెల్లూరు నగరంలోని స్వర్ణాల చెరువు నరసింహ కొండ ,జొన్నవాడ రోప్ వే,అడ్వెంచర్ స్పోర్ట్స్ ఏర్పాటుకు భూములను గుర్తించాలని చెప్పారు. టూరిజం, ఎండోమెంట్, ఫారెస్ట్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీ టూరిజం రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్,డీఎం టూరిజం శ్రీనివాస్, జిల్లా అటవీ శాఖ అధికారి మహబూబ్ బాషా, డిపిఓ శ్రీధర్‌రెడ్డి, డిఈఓ బాలాజీరావు, సోమశిల ఎస్ఈ వెంకట రమణారెడ్డి, ఎండోమెంట్స్, ఇరిగేషన్, టూరిజం, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టోల్‌గేట్ వద్ద హెల్మెట్ పై అవగాహన

**సింగరాయకొండ సీఐ హజరత్తయ్య**





(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, డిశంబర్ 6)

టంగుటూరు టోల్‌గేట్ వద్ద సోమవారం హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను ఆపి, వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, హెల్మెట్ తప్పనిసరిగా ధరిస్తానని వారి చేత ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా సీఐ హజరతయ్య మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం వాహనదారుల జీవిత రక్షణ కోసం తప్పనిసరి అని గుర్తుచేశారు. రోడ్డు ప్రమాదాల సమయంలో హెల్మెట్ ప్రాధాన్యతను వివరించారు. ప్రజల భద్రతకు సంబంధించి నిబంధనలు పాటించడం అనివార్యమని, వీటిని అందరూ పాటిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు మరియు స్థానికులు కూడా పాల్గొన్నారు.

# బియిడి కళాశాలల్లో ఈ.డబ్ల్యు.యస్ కోటా అక్రమాలపై విచారణ జరిపించాలి

**జి శివాజి డిమాండ్**

**గత ప్రభుత్వ నిర్లక్ష్యం.. ఓసిలకు జరుగుతున్న తీవ్ర అన్యాయం**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నూతనంగా ఏర్పడిన ఆంద్ర కేసరి యూనివర్శిటీ పరిధిలోని 110 బియిడి కళాశాలలో ఈ.డబ్ల్యు.యసకోటా క్రింద జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని మాస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు జి. శివాజి శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. మాస్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో శుక్రవాయిరం జరిగిన విలేకరుల సమావేశంలో శివాజీ మాట్లాడుతూ ఏ.పిలో సుమారు 411 బియిడి కళాశాలలు ఉన్నాయని, ఇటీవల కాలంలో అగ్రవర్ణాల వారిలోని నిరుపేదలకు కూడా ఉన్నత విద్యను సులభతరం చేయుటకు కేంద్ర ప్రభుత్వం ఎకనామికల్ వీకర్స్ సెక్షన్ కోటా (ఈ.డబ్ల్యు.యస్)క్రింద విద్యా, ఉద్యోగ రంగాలలో 10 శాతం రిజర్వేషన్లు కల్పించారని శివాజి తెలిపారు. కేంద్రప్రభుత్వ నిబందనల ప్రకారం ఆయా రాష్ట్రల పరిధిలోని విద్యాసంస్థలలోను కేంద్ర పరిధిలో ఉన్న విద్యాసంస్థలలోను ప్రవేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా ఈ.డబ్బ్.యస్ కోటా క్రింద 10శాతం రిజర్వేషన్లు వినియోగించుకోవాలని శివాజీ అన్నారు. అయితే మన రాష్టంలోని ఆచారర్య నాగార్జున యూనివర్శిటి , ఆంద్రకేసరియూనివర్శిటి పరిధిలోని బియిడి కళాశాలల్లో యాజమాన్యాలు ప్రభుత్వ నిబందనలను తుంగలో తొక్కి వారి ఇష్టారాజ్యంగా ఈ.డబ్ల్యా.యస్ సీట్లను భక్తి చేశారని శివాజి ఆరోపించారు. ఎడ్ సెట్ 2023 నోటిఫికేషన్ నందు కూడా ప్రభుత్వం ఈ.డబ్ల్యు.యస్ కోటాను స్థానికుల చేత భర్తీ చేస్తామని ప్రకటించి ఆ తరువాత కమిషన్లకు కకుర్తి పడిన నాటి ప్రభుత్వం అంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత మండలి అధికారులు ఇతర రాష్ట్రలకు చెందిన విద్యార్థులను ఈ.డబ్ల్యు.యస్ కోటా కింద అక్రమంగా బియిడి ప్రవేశాల కోసం అనుమతులు ఇవ్వడం జరిగిందన ఇందులో బాగంగా రాష్టంలోన అన్ని విశ్వవిద్యాలయాల కంటే అదికంగా కళాశాలలు ఉన్న ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనే ఆంద్రకేసరియూనివర్శిటీ పరిధిలో గల 110 బి.యి.డి కళాశాలల్లు బారీ అక్రమాలు జరిగాయని శివాజీ ఆపించారు. ఈ కళాశాలల్లు మొత్తం సీట్లు దాదాపు 11,000 పైగా ఉన్నాయని,వీటికి అదనంగా ఈ.డబ్ల్యా. యస్ కోటా కింద మరో 1100 సీట్లు వచ్చాయి. ఈ.డబ్ల్యా. యస్ కోటా క్రింద మంజూరు అయిన 1100 సీట్లలో 1000 సీట్లుకు పైగా ఇతర రాష్ట్రాలకు చెందిన అనగా ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, జార?ండ్,చత్తీస్ గడ్,సిక్కిం, నాగాలాండ్ విద్యార్డులకు సీట్లను కటాయించాని,కేంద్ర ప్రభుత్వ నిబందనలు ప్రకారం ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు ఈ.డబ్ల్యా.యస్.కోటా ఇవ్వకూడదు ఈడబ్బుమిన్ కాటాకు వీరు అర్హులు కాదని అయినప్పటికి ఏపి.యస్.సి.హెచ్.ఇ అదికారులు బీయిడి కళాశాలల యాజమాన్యం నుంచి లక్షలాది రూపాయలు తీసుకోని అనర్హులైన ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు సీట్లు కేటాయించారని .ఇందులో కూడా ఈ కోటా క్రింద ఆయా రాష్ట్రాలలోని ఓసీ లకు సీట్లు ఇవ్వకూడా పలు కళాశాలల యాజమన్యాలు స్థానికంగా దొంగ సర్టిఫికెట్ లు తయారు చేసి ఆయా రాష్ట్రాలలోని యస్.సి,యస్.టి. ఓ.బి.సి, దలిత మైనారిటి వర్గాలకు చెందిన విద్యార్థులను ఈ.డబ్ల్యా.యస్ కోటా క్రింద చేర్చికోవడం జరిగిందని శివాజీ అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అనేక బి.యి.డి కళాశాలల యాజమన్యాలు, ప్రిన్సిపల్స్ స్థానికంగా ఉన్న ఇంటర్ నెట్ సెంటర్ల ద్వారా వారి కళాశాలలనందు ఉన్నా కంప్యూటర్ల సహాయంతో ఆయా రాష్ట్రాలకు చెందిన నకిలి ఈ.డబ్ల్యా. యస్ సర్టిఫికేట్లు తయారు చేయించి యదేచ్ఛగా అక్రమఅడ్మిషన్ల వ్యవహారానికి నడుం బిగించారన్నారు. ఈ విషయంలో పలువురు తెలుగు ఓసి విద్యార్థులు తమదృష్టకి తీసుకోచ్చారని ఈ మేరకు తాము ఉన్నతాధికారుల ద్వార విచారణ కోరుతున్నమని, నకిలీ పత్రాలు తయారీలో గిద్దలుకు ప్రాంతానికి చెందిన ఓ ప్రభుత్వ డిగ్రీకళాశాల అద్యాపకుడు, ఒంగోలు నందు ఉన్న ఓ సచివాలయ ఉద్యోగి పాత్ర కీలకంగా ఉవుట్లు తమ ద్రుష్టికి రావడంజరిగిందని ఈవిషయమై త్వరలో జిల్లా కలెక్టర్, సూపరింటెండ్ పోలీస్ (యస్పి) మరియు ఉన్నతాదికారులతో పాటు రాష్ట్రప్రభుత్వనికి పిర్యాదు చేయనున్నట్లూ అదేవిదంగా విద్యార్థులతో కలిసి ఉద్యమించనున్నట్లు శివాజీ తెలిపారు. తక్షణమె ఈ అక్రమాలపై విచారణ జరిపించాలని శివాజి డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఈ.సి మెంబర్ పి.జోషఫ్ పాల్గున్నారు.

## బద్దిపూడి గ్రామంలో రెవెన్యూ సదస్సు విజయవంతం

**తహసిల్దార్ వి లావణ్య**

**హర్షం వ్యక్తం చేసిన ప్రజానీకం**



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 6)

ఉలవపాడు మండల పరిధిలోని బద్దిపూడి గ్రామంలో శుక్రవారం రోజున మండల తహసిల్దార్ వి. లావణ్య ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ స్థాయి అధికారుల ఆదేశాల మేరకు బద్దిపూడి గ్రామంలో రెవెన్యూ సదస్సు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ పరిధిలో రైతులు ప్రజా ప్రతినిధులు వివిధ ప్రజా సమస్యలపై 15 వినతి పత్రాలు లిఖితపూర్వకంగా రాసి గ్రామస్తులు మండల తహసిల్దార్ వి. లావణ్యకు సమర్పించి పరిష్కరించమని తెలియపరిచినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీలైనంత త్వరలో మా పై స్థాయి రెవెన్యూ అధికారులకు మరియు సంబంధిత శాఖ అధికారులకు తెలియపరచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నా వంతు పూర్తిస్థాయిలో సహాయ సేవ కార్యక్రమాలు బద్దిపూడి గ్రామ పంచాయతీ ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలకు నా సహకార పూర్తిగా ఉంటుందని ఆమె గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్వో వి. లావణ్య, జిల్లా మ్యానల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, జిల్లా లేబర్ ఆఫీసర్, మండల సర్వేయర్, వీఆర్వో రవిబాబు, సచివాలయ సిబ్బంది, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను అనుసరించి యువత ముందుకు నడవాలి





**(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 6)**

భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, సంఘసంస్కర్త, అంటరానితనం, కుల నిర్మూలన కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తి భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను అనుసరించి యువత ముందుకు నడవాలని కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, టిడిపి నాయకులు పువ్వాడి రామారావు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు లు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పామూరు మండల టిడిపి బిజెపి జనసేన నాయకులతో కలిసి పూలమాలలు వేసి వారు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారతదేశానికి ఆయన చేసిన సేవలు, అందించి మార్గదర్శకాలు నేడు మనం పాటిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివి మనోహర్, ఉప్పలపాటి హరిబాబు, ఇర్రి కోటిరెడ్డి, ఆకుపాటి వెంకటేష్,మెంటా నరసింహారావు, కొండిశెట్టి రమణయ్య, తడికమళ్ళ సుబ్బారావు, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, రహీముల్లా, దర్శి ఏడుకొండలు, రామిశెట్టి సునీల్, ఉమ్మడిశెట్టి శ్రీను, ఎన్ సాంబయ్య, ఎం రమణయ్య, బండ్ల నారాయణ, స్వయంకృషి నాయబ్ రసూల్, దేవరపు మాల్యాద్రి, ఇమ్మడిశెట్టి కిషోర్, సుబ్బయ్య స్వామి, ఎస్ఎంసి చైర్మన్ గుత్తి కొండలరావు,బొప్పూరి రాజేష్, షేక్ సుభాని, షేక్ గౌస్ బాషా, షేక్ కాజా రహమతుల్లా, నొసం నాగేంద్ర చారి, ఖాదర్ బాషా, ఒక వినోద్, శేషం మోషే, సరాబు చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్సి సెంటర్‌లో అంబేద్కర్ వర్ధంతి

### జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకులకిషోర్





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 6)**

భారతదేశంలో అంటరానితనం అనే సామాజిక శాపాన్ని నిర్మూలించటంలో గొప్ప ప్రభావం చూపిన దాదాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహాపురుషుని స్మరిస్తూ జనసేన పార్టీ శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకులకిషోర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి మహ పరినిర్వాన్ దివస్ సందర్భంగా విఆర్సి సెంటర్ నందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాలలు వేసి జనసేన నాయకులు ఘన నివాళు లర్పించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితకాలం కృషి చేసిన మహా పురుషుడు..అప్పటి దేశంలో అసమానతలు రూపుమాపేందుకు కృషి చేసిన స్వతంత్ర సమరయోధుడు అంబేద్కర్‌ని రాజ్యాంగ రూపశిల్పి,భారత రాజ్యాంగ పితామహుడు, ఆధునిక భారతదేశ పితామహుడు,ప్రపంచం గర్వించదగ్గ స్థాయిలో భారత రాజ్యాంగం నిర్మించిన అంబేద్కర్ , సమాజంలో మనకున్న హక్కులనే కాక పౌరులు చేయాల్సిన విధులు, బాధ్యతలు గుర్తుచేసిన మహనీయులు.వారి బాటలో ప్రయాణిస్తూ ఆయన ఉన్నత ఆశయమైన అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకు అందే విధంగా పని చేస్తున్న డిప్యూటి సి ఎం పవన్ కళ్యాణ్ బాటలో ప్రయాణిస్తూ జనసేన పార్టీ ఆశయాలను ప్రజలకు చేరే వేసే విధంగా కష్టపడతామని తెలియజేస్తూ. అ మహపురుషుని కి నివాళులర్పిస్తున్నామన్నారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా డా బీఆర్ అంబేద్కర్‌వర్ధంతి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, డిశంబర్ 6)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్బంగా మాచర్ల నియోజకవర్గం ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి గుండాల సైదులు యాదవ్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలనీ మరియు దేశం లో కొన్ని శక్తులు అంచెలంచెలుగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తీసి వేయాలని కుట్రలు చేస్తున్నాయి, దీనిని ఎస్సీ. ఎస్టీ. బిసి, మైనారిటిలు అంబేద్కర్ వాదులు అడ్డుకొని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలిసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు టవల్ అధ్యక్షుడు పఠాన్ జానీ నియోజకవర్గా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆదినారాయణ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున చారితదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపాలి

## జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 6)**

మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన ప్రకాశం భవనంలో జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నివారణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల కట్టడిపై రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా "ఈగిల్" వ్యవస్థను కూడా ప్రవేశ పెట్టడాన్ని ప్రస్తావించారు. జిల్లా యంత్రాంగం కూడా ప్రభుత్వ ఆలోచనా స్ఫూర్తితో మరింత సమర్థంగా మాదకద్రవ్యాల కట్టడిపై దృష్టిసారించాలన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా "బంగారు బాల్యం" కార్యక్రమాన్ని రూపొందించినందున మాదకద్రవ్యాల వినియోగం వలన విద్యార్థులకు కలిగే సామాజిక, ఆరోగ్య దుష్ప్రభావాలను, ఈ కేసులలో చిక్కుకుంటే చట్టపరంగా ఎదుర్కొనే శిక్షల గురించి కూడా అవగాహన కల్పించాలన్నారు. ఈ దిశగా అన్ని విద్యాసంస్థలలో పోస్టర్లు, బ్యానర్లు పెట్టాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల్లో ఉదయం అసెంబ్లీ సమయంలో కూడా డ్రగ్స్ వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలను వివరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు.



ఈ నెల 7వ తేదీన అన్ని పాఠశాలలో జరిగే పేరెంట్స్- టీచర్స్ మీటింగ్ లోనూ డ్రగ్స్ వినియోగ అనర్థాలను ఒక చర్చనీయ అంశంగా చేర్చాలని ఆయన ఆదేశించారు. ఒంగోలు జి.జి.హెచ్ లోని డ్రగ్స్ డి ఎడిక్షన్ సెంటర్లో వైద్యులు, సిబ్బంది ఖాళీ పోస్టులను భర్తీ చేసేలా రాష్ట్రప్రభుత్వానికి లేఖ రాస్తామన్నారు. డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా నిర్దిష్ట మందులను విక్రయించకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. మత్తు పదార్థాలు సేవించిన వారు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ప్రమాదాలకు కారణమవుతున్నందున డ్రంకెన్ డ్రైవ్స్ పెంచడానికి అవసరమైన స్పీడ్ గన్లు, బ్రీత్ ఎనలైజర్ల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని జాయింట్ కలెక్టర్ చెప్పారు.ఏ.ఎస్.పి. నాగేశ్వరరావు మాట్లాడుతూ డ్రగ్స్ నివారణకు పోలీసు శాఖ పరంగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. నిఘా పెంచామని, ఇతర శాఖలతోనూ సమన్వయం చేసుకుని డ్రగ్స్ వినియోగ అనర్థాలపై ప్రజలలోనూ అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, కనిగిరి ఆర్.డి.ఓ. కేశవర్ధన్ రెడ్డి, ఒంగోలు ఆర్.డి.ఓ. లక్ష్మీ ప్రసన్న, జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఖాజామెహియుద్దీన్, డి.ఎం. హెచ్.ఓ. పద్మజ, జి.జి. హెచ్. సూపరింటెండెంట్ జమున, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ ఏడుకొండలు, డి.టి.సి. సుశీల, ఆర్.ఐ.ఓ. సైమన్ విక్టర్, జిల్లా ఉప విద్యాధికారి ఏ. చంద్రమౌళీశ్వర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దాతల సహకారం మరువలేనిది...




**(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, డిశంబర్ 6)**

విద్యార్థుల కు సహాయం చేయడానికి దాతలు ముందుకు రావడం హర్షించదగిన విషయం అని జిల్లా అందత్వ నివారణ శాఖ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ డి. నళిని తెలిపారు.. జాతీయ అందత్వ నివారణ కార్యక్రమం లో భాగంగా ఇటీవల జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాల ల లో విద్యార్థుల కు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది వీటిలో సైట్ ఉన్న కొండేపి నియోజకవర్గం లోని 5 మండలాల పరిధిలోని పాఠశాల ల విద్యార్థుల కు కళ్ళ జోళ్ళు ఇచ్చే ఖర్చుని స్వంతం గా భరించేందుకు టంగుటూరు లోని రావూరి వెనిల మెమోరియల్ ఫౌండేషన్ వారు ముందుకు వచ్చారని వారి సహకారం తో టంగుటూరు జరుగుమల్లి, కొండేపి, పొన్నలూరు విద్యార్థుల కు ప్రస్తుతం పంపిణి చేస్తున్నట్లు ఆమె తెలిపారు స్థానిక బీసీ గర్ల్స్ పాఠశాల, బీసీ బాయ్స్ పాఠశాల స్థానిక ప్రభుత్వ పాఠశాల లలో శుక్రవారం పంపిణి చేసారు ఈ సందర్బంగా టీడీపీ టంగుటూరు మండల పార్టీ అధ్యక్షులు కామని విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అందరు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకుని తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని సహాయం చేస్తున్న ఫౌండేషన్ వారి సేవ కార్యక్రమం లకు ఎప్పుడైనా తనవంతు సహాయం చేస్తానని తెలిపారు కార్యక్రమం లో జిల్లాలోని అప్తల్మిక్ అధికారులు డాక్టర్ ఆర్. ఎల్. వి. చంద్ర శేఖర్,, ఏం. ఏ. రాజకుమార్,, ఏం. శ్రీనివాసరావు,, ఫౌండేషన్ అధికార ప్రతినిధి రావూరి తిరుమల రాధా కృష్ణ సభ్యులు గోపి సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.







## వెలిగండ్లలో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి



**(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, డిశంబర్ 6)**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వెలిగండ్ల మండలంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి దళిత ప్రజా సంఘ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ కో ఇంచార్జ్ జేపీ రాజు మాదిగ, వెలిగండ్ల మండల అధ్యక్షులు కుమ్మరి కుంట రాజు మాదిగ, మండల ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు పల్లె పోగు యోహాన్ మాదిగ, పల్లె పోగు యోహాన్ మాదిగ ,టిడిపి ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యద్దనపూడి సాల్మన్ టిడిపి నాయకులు బండి శ్రీను, రాజు ,కుమ్మరి కుంట డేవిడ్, తాతపూడి నాని, జుటికే సుధా మాదిగ , స్టూడియో మనోహర్ వీరి సారధ్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.అందరు మాత్రమే కార్యం కోసం జన్మించి ఆ కార్యాన్ని పూర్తి చేసి భౌతికంగా ఈ లోకానికి దూరమైన ప్రజల హృదయాల్లో నిత్యము జీవించే ఉంటారు. వారినే కారణజన్ములు అంటారు నవభారత నిర్మాత భారత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ డిఆర్ అంబేద్కర్‌నివారు కొనియాడారు. ఈ కార్యక్రమాని విజయవంతం చేయటానికి మేడబోయిన గురవయ్య, బాలయ్య, జుటికే ఏసేపు,చెన్నకేశవులు, పల్లె పోగు పెద్దయ్య, తగరం గుండయ్య ,గోన జీవయ్య, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతతం చేయడం జరిగినది.

## కారిపాకంలో మొదలైన రెవెన్యూ సదస్సు



**(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, డిశంబర్ 6)**

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం కారిపాకంలో శుక్రవారం తహసీల్దార్ రాజశేఖర్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు ప్రారంభమైంది.గ్రామకంఠం స్థలాల్లో నివసించేవారికి నివేశ స్వాధీన అనుభవ పత్రాల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా మంజూరు చెయడం లేదని,వాటికీ అనుభవ పత్రాలను మంజూరు చేయాలని అధికారులకు విన్నవించారు.అదేవిధంగా గ్రామంలో ఇంటి స్థలాలు లేక స్థానికులు అవస్థలు పడుతున్నారని,గ్రామ రెవిన్యూలో గల అటవీ స్థలాల్లో ఇంటిపట్టాలు మంజూరు చేయాలని కోరారు.చట్టప్రకారం అటవీస్థలాల్లో ఇంటిపట్టాలు మంజూరు చేయడం వీలు కాదని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ దేవరాజులు,డిఈవో శ్రీరాములు, తహసీల్దార్ తెలిపారు.కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తడ శ్రీను,ఆర్ఐ శివకుమార్,అటవీ బీట్ అధికారి భాను కిరణ్,సర్వేయర్ రమణ,సర్పంచ్ వేనాటి ఆనంద్,విఆర్వో నాగభూషణం, గతంలో పనిచేసిన విఆర్ఓ రవి రెడ్డి పాల్గొన్నారు.

# అణగారిన వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందించే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 6)**

అణగారిన వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందించే మహా యజ్ఞంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉన్నారని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగునుకుల కిషోర్ అన్నారు.గత ప్రభుత్వాలు ఏర్పరచుకున్న క్రిమినల్ సామ్రాజ్యాన్ని కూలదోసి ఏ ఆశయంతో అయితే ప్రభుత్వము వెనుకబడిన వర్గాలకు పథకాలు అందిస్తుందో వారికి చేరవేసే తపస్సు లో ఉన్నారు.ఏపీ టిడ్కో చైర్మన్, జాతీయ మీడియా ప్రతినిధి,జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్‌తరపున గిరిజన నాయకులు పోలయ్య తన అనుచరులతో జనసేన పార్టీ జిల్లా కార్యాలయం,గోమతి నగర్ లో జనసేన నాయకుల సమక్షం లో పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్రంలో గిరిజనులు దోపిడి గురి అవుతున్నారని దశాబ్ద కాలం నుంచి ఆవేదన చెందిన పవన్ కళ్యాణ్ ఈరోజు నువ్వు వారి అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతున్నారు.కనీసం నీరు విద్య అందని గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన వాటిని అందించే ప్రయత్నాలు చేస్తున్నారు.దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన వెనుకబడిన వర్గాలకు ఎంతో మద్దతుగా నిలుస్తూ మౌలిక సదుపాయాల కల్పించే మహ యజ్ఞంలో ఉన్నారు .25వ స్థానానికి వెనుకబడిన రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పథకాన్ని ముందుకు తీసుకువచ్చి... కేంద్రం నుంచి ఆగిపోయిన నిధులను మరలా తెప్పించి దేశంలో నాలుగవ స్థానంలో నిలబెట్టిన సాటిలేని నాయకులు పవన్ కళ్యాణ్ .గత ప్రభుత్వాలు ఏర్పరచిన క్రిమినల్ సామర్థ్యాన్ని కులదొషి వెనుకబడిన వర్గాల లబ్ధి కోసం ప్రభుత్వం వెచ్చిస్తున్న వేల కోట్ల రూపాయలను సొమ్ము చేసుకుంటున్న అవినీతిపరులపై ఉక్కు పాదం మోపి అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్న అంబేద్కర్ ఆశయాలను నిజం చేస్తున్న పవన్ కళ్యాణ్ నిజమైన నాయకుడు అంటూ శుక్రవారం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ సాదరంగా ఆహ్వానిస్తూ పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు.






# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి










(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిశంబర్ 6)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో రెవిన్యూ సదస్సు లలో పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. శుక్రవారం మార్కాపురం మండలం లోని పెద్ద నాగులవరం, తర్లుపాడు మండలం లో బుడ్డ పల్లి, కొనకనమిట్ల మండలంలోని వెలిగండ్ల, పొదిలి మండలం లోని మల్లవరం గ్రామాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూభూ కబ్జాదారుల పాపం పండే రోజు వచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో భూ(భక్షన) రక్షణ చట్టమంటూ జగన్మోహన్ రెడ్డి అమలు చేసి భూ వ్యవస్థను, రెవిన్యూను శాఖను కొత్త కొత్త చట్టాలు తీసుకొచ్చి అస్తవ్యస్తం చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు వాటిని చక్కదిద్దేందుకు అసలైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూసేందుకు కూటమి ప్రభుత్వం రెవిన్యూ సదస్సులను అన్నిచోట్ల 30 రోజులు పాటు నిర్వహించేందుకు ఆలోచన చేయడం జరిగిందన్నారు .గతంలో వైకాపా ప్రభుత్వంపై ఎవరైనా మాట్లాడితే కేసులు పెట్టడం భూములు స్వాధీనం చేసుకోవడం రికార్డులు మార్చడం వన్ బీ లు మార్చేయడం అంటే వాడితో భయపెట్టారని ఎంతోమంది బాధితులు ఇబ్బంది పడ్డారని ఎమ్మెల్యే అన్నారు. వాటన్నింటిని లెక్క తేల్చి అసలైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూసేందుకు ఈ రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు ఎఅసైన్డ్ భూములు, భూ కబ్జాలకు పాల్పడిన వారందరికీ ఖబడ్దార్ ఇక నుంచి అసలైన లబ్ధిదారులకు బీసీలకు అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం శ్రద్ధ చూపుతుందన్నారు. ఇది మంచి ప్రభుత్వం అని ముందే చెప్పాం దాని ప్రకారం ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా చూస్తామని అన్నారు. ఇకనుంచి కబ్జాదారులకు బ్యాండ్ బాజా తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా మీ మనస్సాక్షి కనిపిస్తే ఆక్రమణ భూములను ప్రభుత్వానికి అప్పగిస్తే కొంతైనా శిక్ష నుంచి ఉపశమనం కలిగించే అవకాశం ఉందని అటుగా ఆలోచన చేయాలని లేని పక్షంలో తగిన విధంగా చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమం లో సబ్ కలెక్టర్ వెంకట్, ఆయా మండలాల రెవిన్యూ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## పుల్లలచెరువులో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, డిశంబర్ 6)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతిని పుల్లల చెరువు వైస్సార్సీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగంగుంట్ల ప్రసాదు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,దిక్సూచి భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలయసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దోమకాలు వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆరేవుల ఇస్సాకు, బడిపాటి ఆంజనేయులు,వీరదాసు సుబ్బయ్య,ఆరేవుల ఏసుబాబు, బడిపాటి దేవదాసు, ఆరేవుల ఏసోబు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన వైసిపి నాయకులు

(షణ్ముఖ వెలుగు, పాపూరు, డిశంబర్ 6)

డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పామూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన పామూరు మండల నాయకులు. ఈ సందర్భంగా దేశానికీ వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ షైక్ చాంద్ బాషా (బుజ్జి), సీనియర్ నాయకులు అంబటి కొండారెడ్డి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, వైసీపీ జిల్లా యువత కార్యదర్శి ఇర్రి కృష్ణారెడ్డి, మండల బూతుకమిటీ అధ్యక్షులు గట్లా విజయభాస్కర్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు నాయబ్ రసూల్, మాజీ సచివాలయ కన్వీనర్ షేక్ గయాజ్,ఎస్టీ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు, దండు నారాయణ రెడ్డి, పోలేపల్లి బాల సిద్దయ్య, షైక్ రసూల్ ఖాన్,సిద్దవటం వెంకటేశ్వర రెడ్డి, షేక్ కాలేషా, తదితరులు పాల్గొన్నారు.



## లోకేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ దివి శివరాం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 6)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ,మానవ వనరుల శాఖమంత్రి నారా లోకేష్ బాబును ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయం నందు కందుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం దంపతులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా లోకేష్ బాబు , శివరాం మధ్య కందుకూరు నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులు, పార్టీ బలోపేతంపై ఏవిధంగా ముందుకు వెళ్తున్నారనే దానిపై సుదీర్ఘంగా చర్చ జరిగినట్లు మోషే మీడియాకు తెలియజేశారు. లోకేష్ బాబును కలిసిన సందర్భంలో శివరాం వెంట దివి సౌభాగ్య లక్ష్మి , నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తదితరులు ఉన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నోట్ బుక్స్ పంపిణీ

టిడిపి నాయకులు యారవ, మెంట, పత్తు.





(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 6)

దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఎస్సీ పాలెం ప్రభుత్వ పాఠశాలలో టిడిపి నాయకుల ఆర్థిక సహకారంతో బాల బాలికలకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను అనుసరించి యువత ముందుకు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెంటా నరసింహారావు, స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, గ్రామపంచాయతీ 13వ వార్డు సభ్యులు షేక్ సుభాని భాష,టిడిపి నాయకులు పత్తు మస్తాన్, నాగి వెంకటస్వామి, అబ్బూరి శేషయ్య, బాబు, అస్లీమ్, రాచ్‌రీరి ఏలియా తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, డిశంబర్ 6)

నియోజకవర్గ పరిధిలోని గిద్దలూరు ఆర్టీసి డిపోకు కొత్తగా వచ్చిన 3 అల్ట్రా లగ్జరీ, 3 ఎక్స్‌ప్రెస్ బస్సులను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శుక్రవారం జండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన గిద్దలూరు నియోజకవర్గానికి నూతన బస్సులు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. మరికొన్ని బస్సులు కూడా గిద్దలూరు డిపోకు అవసరం ఉందని, వాటి పూర్వాపరాలను పరిశీలిస్తామని తెలియజేశారు. అలాగే బస్సు డిపోలో పేరుకుపోయిన వ్యర్థ పదార్థాలను, వర్షానికి నదులను తలపిస్తూ నిలిచిపోయిన మురుగునీరును పరిశీలించి తక్షణమే వాటిని తొలగించే ఏర్పాటు చేయాలని డిపో మేనేజర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ బోనబోయిన చంద్రశేఖర్, దుత్త బాలేశ్వరయ్య , ఒబిలి బోయిన వెంకటయ్య, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ఆర్టీసీ డిపో మేనేజర్ బి చంద్రశేఖర్, గురవయ్య, ట్రాఫిక్ సిఐ మౌనిక, ఆర్టీసీ ఉద్యోగులు పోలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రమాణస్వీకార మహోత్సవాన్ని జయప్రదం చేయండి

ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్

(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 6)



ఈ నెల 9వ తేదీన విజయవాడ ఆర్టీసి బస్టాండ్ దగ్గరలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా టీడీపీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ ప్రమాణస్వీకారం చేయనున్నారని జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమానికి ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని తెలుగుదేశంపార్టీ ముస్లిం మైనారిటీ సెల్, అన్నీ అనుబంధ కమిటీలలో సభ్యులుగా ఉన్న వారంతా తప్పక హాజరై ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల, డిశంబర్ 6)
దళిత బహుజన భీమ్సేన దప్పు, జానపద కళాకారులసంఘం ఆధ్వర్యంలో మాచర్ల పార్క్ సెంటర్ నందు గల అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం పూలమాలలతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణు బాబు రావడం జరిగింది. ఆయన మాట్లాడుతూ భారతదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన సేవలు ఎంతోమరువలేని వి పేద ప్రజలకు ఆయన అందించిన సేవలు మరువలేము అని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చదువు ద్వారానే ఈ సమాజంలో మనిషి ఉన్నత విలువలో చేరుతారని ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అని అన్నారు. దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి ఈ భారతదేశానికి ప్రపంచ దేశాల కంటే పెద్ద రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, ఆర్థికవేత్త, రాజకీయనాయకుడు, సంఘసంస్కర్త,రచయిత, భారతరత్న, 1990సంవత్సరంలో ఆయనకు భారతరత్న ఇవ్వడం జరిగింది. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయులుగా నిలిచిన గొప్ప నాయకుడు, దళితుల సామాజికరాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపక కోసం ఎంతో కృషి చేశాడు, అదేవిధంగా అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు అని ఆ మహనీయునికి ఆశయాల నో నెరవేర్చాలని అని అన్నారు. దప్పు మరియు జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆదిరాల మాట్లాడుతూ భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రతి పౌరుడు కి సమానమైన హక్కులు సమానమైన చట్టాలు రిజర్వేషన్లు పొందుపరచడం జరిగింది ఆయన స్పందించుకుంటూ దళితుల కోసం బహుజనుల కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేసిన మహా మనిషి గుర్తు చేసుకొని ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి సామేలు, దప్పు మరియు చర్మకారుల మాచర్ల టౌన్ ప్రెసిడెంట్ మాచర్ల కాశయ్య, కుక్క మూడి యాకోబు జాన్,కడియంశా రమ్మ, కడియం అన్నారావు, మాచర్ల రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# దార్శనికుడు అంబేద్కర్ భారతరత్న అంబేద్కర్ 68వ వర్ధంతి సభలో వక్తల నివాళులు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 6)
భారతరత్న, జాతీయోద్యమ నాయకుడు, సామాజిక సమసమాజ స్థాపకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కందుకూరు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రేణమాల అయ్యన్న అధ్యక్షత వహించి మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు దళిత,బడుగు, బలహీన వర్గాల ప్రజలకే భారత పౌరులైన ప్రతి ఒక్కరికి ప్రశ్నించే హక్కు, భావ ప్రకటన స్వేచ్ఛ కల్పించారని అన్నారు. ప్రముఖ అంబేద్కరిష్ట్ గేరా చిరంజీవి మాట్లాడుతూ అంబేద్కర్ స్వాతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాలతో పాటు అణగారిన నిమ్న జాతుల ఆకాంక్షలను ప్రభవించే విధంగా నిలిచారని ప్రపంచంలోనే మహోన్నతమైన రాజ్యాంగాన్ని దేశానికి అందించారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుపరం చేసి దళిత బడుగు బలహీన వర్గాలను అడుక్కునే వారిగా తయారు చేస్తున్నాడని విమర్శించారు. ఉపాసక గాండ్ల హరిప్రసాద్ మాట్లాడుతూ మంచినీటి కోసం మొట్టమొదట మహద్ చెరువు పోరాటం ద్వారా మానవ హక్కుల ఉద్యమానికి నాంది పలికి సమత కలిగిన బౌద్ధ భారతాన్ని కలగన్నవాడు అంబేద్కర్ అని అన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు బిల్లా.రమణయ్య మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సామాజిక సూత్రానికి అంబేద్కర్ ఆదర్శప్రాయమని కొనియాడారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి వల్లూరు కోటేశ్వరావు మాట్లాడుతూ భారతదేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి సమానత్వ సాధనకు పాటు పడినవారు అంబేద్కర్ అని అన్నారు. వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రావులకొల్లు బ్రహ్మానందం మాట్లాడుతూ రాజ్యాంగం రచించడంలో అంబేద్కర్ పడిన శ్రమ,కష్టం భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో కనపడుతుందని చెప్పారు. సచివాలయం కన్వీనర్ షేక్ రహీమ్ మాట్లాడుతూ దేశంలో ఉన్న అన్ని రకాల ప్రజల అవసరాలు,హక్కులు, బాధ్యతలు,విధులను కల్పించినవారు అంబేద్కర్ అని అన్నారు. వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు షేక్ రిజ్వాన్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశంలో ఏ ఒక్క వర్గానికి సంబంధించిన నాయకుడు కాదని జాతీయ మహోన్నత నేత అని కొనియాడారు. వైఎస్ఆర్ సీపీ మహిళా విభాగం నాయకురాలు తలారి ప్రసన్నకుమారి మాట్లాడుతూ పురుషులతోపాటు మహిళలకు అన్ని రంగాలలో సమాన హక్కులు కల్పించిన మహిళా పక్షపాతి అంబేద్కర్ అని అన్నారు.సీనియర్ న్యాయవాది ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశంలో తీసుకురావాలన్న సమానత్వాన్ని,సమ సమాజాన్ని మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో అమలు చేసి చూపించారని,ఎస్సీ. ఎస్టీ.బీసీ మైనార్టీ ప్రజలతోపాటు మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలని సంక్షేమ కార్యక్రమాలు కొనసాగించారన్నారు. దళిత, బడుగు,బలహీన వర్గాల ప్రజల ఆరోగ్యాలు బాగుండాలని ఫ్యామిలీ క్లినిక్లు, ఆస్పత్రులు ఆధునికరించటం చేశారని అన్నారు.ఎస్సీ.ఎస్టీ. బీసీ విద్యార్థులు చదువులు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడాలని ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కలలు కన్నా రాజ్యం నెరవేరటానికి నాంది పలికిన వాడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయినప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నదని విమర్శించారు. డిసెంబర్ 11న రైతులకు ఇచ్చిన హామీలను,వాగ్దానాలను అమలు చేయాలని, 27న పెంచిన కరెంటు చార్జీలను తగ్గించాలని, జనవరి 3న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు పిలుపులో భాగంలో అందరూ నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాలతో పాల్గొనాలని ఈ సందర్భంగా కోరారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలనేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గణేశం గంగిరెడ్డి, పాశం కొండయ్య,రేణమాల. అయ్యన్న, రావులకొల్లు. బ్రహ్మ నందం,బిల్లా.రమణయ్య,గేరా చిరంజీవి, వల్లూరి. కోటేశ్వరరావు , పల్నాటి. చెన్నయ్య,షేక్ రహీం,ఉచ్చులూరి.రవీంద్ర ,కూరపాటి వెంకట్రామిరెడ్డి, జంగిలి ఇశ్రాయేలు, గల్లా వెంకటేశ్వర్లు, షేక్ రిజ్వాన్, తలారి.ప్రసన్న కుమారి, తన్నీరు.ధరణి, షేక్ అబ్దుల్ కలాం, ఆలూరి.సుందర్రావు,నక్కా విజయకుమార్, గొర్రె పాటి శ్రీనివాసులు,శ్రీరామ కుమారస్వామి, కొచ్చర్ల మాల్యాద్రి, తాడికొండ వెంకట్రావు, అప్పనబోయిన.శివకృష్ణ, సిహెచ్.వెంకటేశ్వర్లు, వడ్డిముక్కల.సురేష్, ద్రోణాదుల.మణిబాబు,జంగిలి ప్రభుదేవా, చనమాల కోటేశ్వరరావు, దేవరకొండశరత్,ప్రసన్నకుమార్, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.





## నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన కందుల విగ్నేష్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 6)
పట్టణంలోని సాయి కళ్యాణ మండపంలో శుక్రవారం రాత్రి కొంగలేటి రవి శంకర్‌రెడ్డి, నందినీల వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు యువ నాయకుడు కందుల విగ్నేష్‌రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన తూర్పు కోడిగుడ్లపాడు గ్రామస్తులు



(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 6)
మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ గ్రామస్తులు శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మాట్లాడుతూ తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జంగాలపల్లె నుండి తూర్పు కోడుగుడ్లపాడు వరకు తారు రోడ్డు ప్యాచ్ వర్క్ నిమిత్తం 11 లక్షల రూపాయలు, ఎస్సీ కాలనీ వాసులు సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న ఎస్సీ సబ్ ప్లాన్ కింద 48 లక్షలు మంజూరు చేయించినందుకు హర్షం వ్యక్తం చేశారు. టెండర్ల ప్రక్రియ పూర్తికాగానే త్వరితగతిన కార్యచరణ పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, తూర్పు కోడిగుడ్లపాడు టిడిపి నాయకులు దారపనేని రాజేంద్రప్రసాద్, నరసింహనాయుడు, నుచ్చుపొద ఫిషర్మెన్ సొసైటీ మాజీ అధ్యక్షులు కౌలూరి ఖాజా రహమతుల్లా పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల గుండె దివ్వెలు వెలిగించిన భానుడు అంబేద్కర్

**నెల్లూరులో మంత్రి పొంగూరు నారాయణ నివాళి**
**అంబేద్కర్ ఆశయ సాధన కోసం చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారు**



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 6)
అణగారిన వర్గాల గుండె దివ్వెలు వెలిగించిన భానుడు అంబేద్కర్ అని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఏసీ నగర్లోని బిసికెసి కళ్యాణ మండపంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ పోరాటమంతా బహుజనుల రాజ్యాధికారం దిశగానే సాగిందన్నారు. అణగారిన వర్గాల గొంతుకను వినిపించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని, ఆయన ఆశయాల సాధన కోసం సీఎం చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని వెల్లడించారు. గత ప్రభుత్వాలు అంబేద్కర్ ఆశయాలపై నీళ్ళు చల్లాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.. అంబేద్కర్ పోరాటపటిమను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.. అంబేద్కర్ కు నివాళి అర్పించిన అనంతరం రెవెన్యూ సదస్సులో మంత్రి పాల్గొన్నారు.





# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

## డాక్టర్ ఆకుపాటి

(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 6)
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పామూరు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల నందు ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్. ఈ సందర్భంగా దేశానికి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

